మహబూబ్‌నగర్ వార్త



నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట

## 76 మంది విద్యాశాఖ సిబ్బందికి

# షోకాజ్ నోటీసులు

### జారీ చేసిన జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

**గద్వాల ఏప్రిల్ 2,ప్రభాతవార్త :** జిల్లాలోని పలు ప్రభుత్వ పాఠశాలల్లో ఎఫ్.ఆర్.ఎస్(ఫేస్ రికగ్నైజ్ సిస్టం) హాజరు విధానం సక్రమంగా నిర్వహించకపోవడం వలన 76 మంది విద్యాశాఖ సిబ్బందికి షోకాజ్ నోటీసులు జారీ చేసినట్లు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.గురువారం జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని ప్రభుత్వ పాఠశాలలలో అమలవుతున్న ఫేషియల్ రికగ్నిషన్ సిస్టమ్ హాజరు నమోదుపై సమగ్రంగా పరిశీలించగా, పలుచోట్ల ఉపాధ్యాయులు, ఇతర సిబ్బంది ఎఫ్.ఆర్.ఎస యాప్‌లో హాజరు సక్రమంగా నమోదు చేయక పోవడం గమనించారు. ఈ నేపథ్యంలోనే కలెక్టర్ జిల్లా పరిధిలోని 61 పాఠశాలలకు చెందిన 76మంది బోధన, బోధనేతర సిబ్బందిపై చర్యలు తీసుకుంటూ వారికి షోకాజ్ నోటీసులు జారీ చేశామన్నారు. సంబంధిత సిబ్బంది తమ సంజాయిషీని మూడురోజుల లోపు సమర్పించాల్సిందిగా కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు, సిబ్బంది ప్రభుత్వం నిర్దేశించిన విధి విధానాలను కచ్చితంగా పాటించడంతోపాటు, ప్రతిరోజూ ఎఫ్.ఆర్.ఎస్ ద్వారా హాజరును తప్పనిసరిగా సమయానికినమోదుచేయాలని కలెక్టర్ స్పష్టమైన ఆదేశాలు జారీచేశారు. భవిష్యత్తులో ఇటువంటి నిరక్ష్యం పునరావృతమైతే కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ తీవ్రంగా హెచ్చరించారు. జిల్లాలో విద్యా వ్యవస్థను మరింత బలోపేతం చేయడంలో భాగంగా ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఈ సందర్భంగా కలెక్టర్ ఆదేశించారు.

## వార్డు ఉప ఎన్నిక షెడ్యూల్ విడుదల

**నారాయణపేట, ఏప్రిల్ 2 ప్రభాతవార్త :** నారాయణ పేట జిల్లాలోని మక్తల్ మున్సిపాలిటీ పరిధిలోని 6వ వార్డు ఉప ఎన్నికకు రాష్ట్ర ఎన్నికల సంఘం నోటిఫికేషన్ జారీ చేసినట్లు జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు. కలెక్టరేట్‌లో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఉపఎన్నిక షెడ్యూల్ వివరాలను వెల్లడించారు. గత ఫిబ్రవరి 11న రాష్ట్రవ్యాప్తంగా మున్సిపాలిటీలకు ఎన్నికలు నిర్వహించినప్పటికీ, మక్తల్ మున్సిపాలిటీలోని 6వ వార్డులో బీజేపీ అభ్యర్థి ఆత్మహత్య చేసుకోవడంతో ఆ వార్డు పోలింగ్ రద్దు అయింది.దీంతో మిగిలిన 15వార్డులకు మాత్రమే పోలింగ్ నిర్వహించారు.తాజాగా ఎన్నికల సంఘం విడుదలచేసిన షెడ్యూల్ ప్రకారం ఈనెల 2నుండి 6వరకు నామినేషన్లు స్వీకరించనున్నారు. 7న నామినేషన్ల పరిశీలన, 8న అప్పీలు స్వీకరణ, 9న తుది నిర్ణయం ప్రకటించనున్నారు. అలాగే 10న మధ్యాహ్నం 3 గంటల వరకు నామినేషన్ల ఉపసంహరణకు గడువు ఉంటుంది. ఈ నెల 18న పోలింగ్ నిర్వహించగా, 20న ఓట్ల లెక్కింపు చేసి అదే రోజు ఫలితాలు ప్రకటించనున్నారు. ఏవైనా అనుకోని కారణాల వల్ల 18న పోలింగ్ జరగకపోతే, 19న పోలింగ్ నిర్వహించి 20న కౌంటింగ్ చేపడతారు ఇక పోలింగ్ పూర్తయ్యే వరకు అంటే ఈ నెల 20 వరకు మక్తల్ పట్టణంలో ఎన్నికల కోడ్ అమలులో ఉంటుందని అధికారులు తెలిపారు.



మాట్లాడుతున్న కలెక్టర్ ప్రతీక్ జైన్

## సర్వాయి పాపన్న పోరాట స్ఫూర్తిని కొనసాగించాలి: కలెక్టర్

**మహబూబ్‌నగర్,ఏప్రిల్ 2, ప్రభాతవార్త:** సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ పోరాటస్ఫూర్తితో ముందుకెళ్లాలని కలెక్టర్ ఖుష్బూ గుప్తా సూచించారు. జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో గురువారం సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి వేడుకలు నిర్వహించారు. సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి కలెక్టర్ తదితరులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పోరాట యోధుడు పాపన్నగౌడ్ వర్ధంతి వేడుకలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తోందని గుర్తు చేశారు. అన్యాయాన్ని ఎదురించేందుకు సర్వాయి పాపన్నగౌడ్ చేసిన పోరాటం అందరికీ స్ఫూర్తిదాయకమన్నారు.ఆమహనీయుని ఆశయాలకు అనుగుణంగా సామాన్యులకు ఫలాలు అందేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు. జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి ఇందిర, గౌడ సంఘాల తదితరులు పాల్గొన్నారు.



పాపన్న గౌడ్ విగ్రహం వద్ద నివాళులు అర్పిస్తున్న కలెక్టర్, జిల్లా అధికారులు, నాయకులు, ప్రజాప్రతినిధులు




## చెలరేగిపోతున్న

# మట్టి మాఫియా...

- గుట్టలను గుంతలు చేసిన ఘనులు
- ప్రభుత్వ భూమిలో మట్టి తవ్వకాలపై కలెక్టర్‌కు ఫిర్యాదు...
- వెంటనే చర్యలకు ఆదేశాలు జారీ చేసిన కలెక్టర్

**గద్వాల ఏప్రిల్ 2, ప్రభాతవార్త :** కొండల వంటి గుట్టలను మట్టి మాఫియా గుంతల మయంగా మార్చారు. ప్రతి రోజు రాత్రి వేళల్లో ప్రభుత్వ భూమిలో మట్టి త్రోవ్వకాలు చెస్తూ టిప్పర్లతో మట్టిని తరలిస్తు మట్టి మాఫియా చెలరె గిపోతున్నారని స్థానికులు కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. కలెక్టర్ వెంటనే స్పందించి పక్కనే వున్న సంబంధిత తహసీల్దార్‌కు చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు.వివరాల్లోకి వెళితే... గద్వాల మండల పరిధిలోని చేనుగోని పల్లె గ్రామంలో గురువారం పల్లె ప్రగతి పట్టణ ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా గ్రామ సభ నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ గ్రామ సభకు రావడంతో గ్రామంలోని పలు సమస్యలపై కలెక్టర్‌కు పిర్యాదు చేశారు. ఫిర్యాదు దారుల సమస్యలపై కలెక్టర్ స్పందిస్తూ సమస్యల పరిష్కార సంబంధిత అధికారులకు చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. గ్రామంలోని సర్వే నెంబర్ 616 ప్రభుత్వ భూమిలో అక్రమంగా మట్టి తరలిస్తు న్నారని గ్రామ రైతులు ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదుపై వెంటనే కలెక్టర్ ఆదేశాలు జారీ చేయ గా గద్వాల తహసీల్దార్ హరికృష్ణ సంఘటన స్థలానికి చేరుకొని అక్రమంగా మట్టి తరలిస్తున్న వారిపై చర్యలు చేపట్టారు. గ్రామ శివారులో వున్న సర్వే నెంబర్ 616,/17,18 ప్రభుత్వ భూములైన వజ్రాల గుట్టలో అక్రమంగా మట్టిని తరలించినట్లు గుర్తించారు.తహసీల్దార్ గ్రామ రైతు లను వివరాలను అడుగగా రోజు రాత్రుల పూట మట్టి తరలిస్తూన్నారని, దీంతో మా పంట పొలా లు దెబ్బతింటూన్నాయిని, పొలాలకు వెళ్లేందుకు దారి కూడా ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశా రు. ఇరుకు మట్టి రోడ్డు పై పెద్ద పెద్ద తిప్పర్లు వెళ్లడంతో తీవ్ర ఇంబందులు ఎదురుకుంటున్నట్లు రైతులు తెలిపారు. గద్వాలకు చెందిన రాజకీయ పలుకుబడి గల వ్యక్తులు ఈ అక్రమాలకు పాల్పడుతున్నట్లు గ్రామ రైతులు తెలిపారు. అక్రమ మట్టి రావానను అడ్డుకునేదుకు వెళ్లిన వారిపై దాడికి పాల్పడ్డారని వాపోయారు. మేము భూమి కొన్నామని మీ దిక్కున్న చోట చెప్పుకోండి అని దురుసుగా మాట్లాడారాని రైతులు తెలిపారు. ఈ విషయంపై పూర్తి విచారణ జరిపి ప్రభుత్వ భూమిలో అక్రమాలకు పాల్పడిన వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ రైతులకు హామీ ఇచ్చారు.ఈ విచారంలో ఆర్ఐ వెంకటేశ్వర్ రెడ్డి,తహసీల్దార్ సిబ్బంది,గ్రామరైతులు వున్నారు.



సంఘటన స్థలంలో విచారణ చేస్తున్న తహసీల్దార్ హరికృష్ణ



మాట్లాడుతున్న ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి

## దశలవారీగా పాత

# పాలమూరు అభివృద్ధి

### సమస్యలుంటే కార్పొరేటర్ దృష్టికి తీసుకురండి

### ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి

**మహబూబ్‌నగర్, ఏప్రిల్ 2 ప్రభాతవార్త:** పాత పాలమూరు ప్రాంత అభివృద్ధి కోసం దశలవారీగా పాఠశాలలు, కమ్యూనిటీ హాళ్లు, రోడ్లు వంటి మౌలిక వసతులను మెరుగుపరుస్తామని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి హామీ ఇచ్చారు. మహబూబ్ నగరంలోని పాత పాలమూరు, 10 వ డివిజన్‌లో నిర్వహించిన 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక వార్డు సభ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజల మధ్యకు వెళ్లి వారి సమస్యలను తెలుసుకొని పరిష్కరించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. విద్యా రంగంలో భాగంగా నాణ్యమైన విద్య అందించేందుకు ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలను ఏర్పాటు చేస్తున్నామని వెల్లడించారు. పెన్షన్లు అందని అర్హులైన వారికి కూడా త్వరలో మంజూరు చేయనున్నట్లు తెలిపారు. ప్రజలు తమ సమస్యలను తమ కార్పొరేటర్ ద్వారా తెలియజేస్తే వెంటనే పరిష్కరించేందుకు తగు చర్యలు తీసుకుంటామని ఆయన స్పష్టం చేశారు. అనంతరం డివిజన్‌లోని మహిళలకు ఆయన ఇందిరమ్మ చీరలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, నగర మేయర్ గుమ్మాల మమత, డిప్యూటీ మేయర్ సురేందర్ రెడ్డి, పదవ డివిజన్ కార్పొరేటర్ రమేష్ బాబు, మున్సిపల్ కమిషనర్ రామాంజనేయులు రెడ్డి పాల్గొన్నారు.



ప్రజాపాలన కార్యక్రమంలో మాట్లాడుతున్న మహబూబ్‌నగర్ ఎస్పీ జానకి

## నేరాల నియంత్రణకు

# సీసీ కెమెరాలు కీలకం

### వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

### యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

### మహబూబ్‌నగర్ ఎస్పీ జానకి

### హన్వాడలో గ్రామసభ ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక

### 99 రోజుల కార్యచరణలో భాగంగా నిర్వహణ

**మహబూబ్‌నగర్,ఏప్రిల్ 2, ప్రభాతవార్త :**గ్రామాల్లో నేరాల నివారణకు సీసీ కెమెరాల ఏర్పాటు కీలకమని పేర్కొంటూ, గ్రామ ప్రవేశ ద్వారాలు, ప్రధాన రహదారులు మరియు ప్రజలు ఎక్కువగా తిరిగే ప్రాంతాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని –మిగతా3లో..

## ప్రజలకు సంక్షేమ ఫలాలు అందించేందుకే గ్రామసభలు

### ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ గొప్ప కార్యక్రమం

### ఒకేరోజు జిల్లాలోని 268 గ్రామపంచాయతీలలో గ్రామసభలు

### వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

**వనపర్తి ప్రతినిధి, ఏప్రిల్ 2, ప్రభాతవార్త:** పేద ప్రజలకు సంక్షేమ ఫలాలు అందించేందుకే గ్రామ సభలని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు.గురువారం ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణలో భాగంగా ఏదుల మండలం ఏదుల గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో గ్రామసభ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. కార్యక్రమం ప్రారంభానికి ముందు తెలంగాణ గీతాలాపన చేసి, గ్రామ పంచాయతీ కార్యదర్శి ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ పై రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అందించిన సందేశాన్ని చదివి గ్రామ ప్రజలకు వినిపించారు.ప్రణాళికలో భాగంగా కొత్తగా ఎన్నికైన ప్రజాప్రతినిధుల బాధ్యతలపై గ్రామ సభలో చర్చించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఒకే రోజు జిల్లాలోని 268 గ్రామపంచాయతీలో గ్రామసభలు నిర్వహించడం ప్రశంసనీయమన్నారు.గ్రామంలో జరగాల్సిన అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు అందాల్సిన సంక్షేమ కార్యక్రమాల విషయాలని గ్రామసభ ముందు ఉంచడమే దీని యొక్క ముఖ్య ఉద్దేశమన్నారు. ఏదుల మండల కేంద్రంలో గ్రామస్తుల కోరిక మేరకు ఎమ్మెల్యే నిధుల నుంచి నూతన బస్టాండును నిర్మించేందుకు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. అదేవిధంగా కలెక్టర్ ద్వారా పాఠశాల భవన నిర్మాణం కోసం కూడా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. మండల కేంద్రంలో జూనియర్ కళాశాల ఏర్పాటు కోసం కూడా ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో ఆర్డీవో సుబ్రహ్మణ్యం, తహసిల్దార్లు ముబీనా, మల్లికార్జున్, గ్రామ సర్పంచ్ పరశురామ్, ఇతర అధికారులు ప్రజలు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే, చిత్రంలో కలెక్టర్

**బహుజన ధీరత్వానికి ప్రతీక సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్...**

బహుజన ధీరత్వానికి ప్రతీక సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని, గెరిల్లా యుద్ధ విధానంలో గోల్కొండ కోటపై జెండా ఎగరవేసిన పాపన్న బహుజనుల అభివృద్ధికి ఎంతో కృషి చేశారని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు.సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ వర్ధంతి సందర్భంగా ఎమ్మెల్యే హాజరయ్యారు.ఈ సందర్భంగా సర్దార్ సర్వాయి పాపన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్వాయి పాపన్న నాడు మొఘల్, జమీందారుల అణచివేతకు వ్యతిరేకంగా పోరాడి, పేదలు, బహుజనుల రక్షకుడిగా నిలిచారని ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆయన సూచించారు. వనపర్తి జిల్లా కేంద్రంలో గౌడ సోదరుల సౌకర్యార్థం ఒక ఎకరా స్థలంలో సామూహిక నిర్మాణ భవనం చేపట్టనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. కార్యక్రమంలో వనపర్తి మార్కెట్ యార్డ్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, జిల్లా అడిషనల్ కలెక్టర్ కిమ్యా నాయక్, మున్సిపల్ వైస్ చైర్మన్ మధుసూదన్ గౌడ్, వనపర్తి పట్టణ కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలి

### సామజిక సమస్యలపై స్పందించాలి: కలెక్టర్

**గద్వాల ఏప్రిల్ 2, ప్రభాతవార్త :** గ్రామాల అభివృద్ధికి ప్రజాప్రతినిధులు, అధికారులే కాక ప్రతి ఒక్కరూ సహకరించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ పిలుపునిచ్చారు. ముక్యంగా గ్రామంలోని సామాజిక సమస్యలపై స్పందించాలని అప్పుడే గ్రామ అభివృద్ధి సాధ్యం అవుతుందన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా గురువారం గద్వాల మండలం చేనుగోనుపల్లి గ్రామంలో జరిగిన గ్రామసభలో కలెక్టర్ పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వం అమలు చెసే ప్రతి పతకం పేద ప్రజలకోసమే అని, వివిధ రకాల ప్రభుత్వ పతకాలకు అర్హులైన ప్రతి ఒక్కరికి పతకాలు అందుతాయని అన్నారు. కాకపోతే కొన్నిపతకాలలో అర్హులు పెద్ద మొత్తంలో వున్నప్పుడు వారికీ దశలవారీగా అర్హులైన వారందరికీ పతకాలు అందుతాయని తెలిపారు. అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వం నుంచి అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలతో పాటు కొత్తగా ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని అమలు చేస్తుందన్నారు. అలాగే వచ్చే విద్యా సంవత్సరం నుంచి ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు అల్పాహారం, ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం పథకాలను ప్రవేశపెడుతుందన్నారు. గృహజ్యోతి, గ్యాస్ సిలిండర్‌కు రూ 500 సబ్సిడీ, ఇందిరమ్మ ఇండ్లు, మహాలక్ష్మి, తదితర ప్రభుత్వ సంక్షేమ పథకాలు రాని అర్హులైన వారికి కూడా ప్రభుత్వం త్వరలోనే అమలు చేస్తుందని – మిగతా4లో..



గ్రామ సభలో మాట్లాడుతున్న కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

### - భక్తుల రద్దీకి కట్టుదిట్టమైన ఏర్పాట్లు,

### - నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్

## లింగమయ్య నామస్మరణతో

# మార్మోగిన సలేశ్వరం

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఏప్రిల్ 2 ప్రభాతవార్త:** నల్లమల అటవీ ప్రాంతంలో క్షేత్రస్థాయిలో పర్యటించి జాతర ఏర్పాట్లను నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్‌జీ పాటిల్‌లు స్వయంగా పరిశీలించారు. కలెక్టర్ మాట్లాడుతూ నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గ పరిధిలోని లింగాల మండలంలోని సుందరమైన నల్లమల అడవులు మధ్య వెలసిన ప్రసిద్ధ పుణ్యక్షేత్రం సలేశ్వరం లింగమయ్య స్వామి జాతర బుధవారం ఉదయం భక్తి శ్రద్ధల మధ్య ఘనంగా ప్రారంభమైంది. ప్రతి సంవత్సరం నిర్వహించే ఈ జాతరకు తెలంగాణతో పాటు పక్క రాష్ట్రాల నుండి కూడా వేలాది మంది భక్తులు తరలివస్తుండటం విశేషం. మూడు రోజులపాటు కొనసాగే ఈ మహోత్సవాన్ని దృష్టిలో ఉంచుకుని జిల్లా యంత్రాంగం ముందస్తుగా విస్తృత ఏర్పాట్లు చేపట్టిందని, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేస్తున్నాయని, ముఖ్యంగా తాగునీటి సరఫరా, అన్నదానం, విశ్రాంతి మండపాలు, తాత్కాలిక నివాస సదుపాయాలు వంటి అంశాలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు.



ఏర్పాట్లను పరిశీలిస్తున్న కలెక్టర్

ఏర్పాట్లపై భక్తులతో కలెక్టర్ ఆరా భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ఏర్పాటు చేసిన క్యూలైన్లు, పార్కింగ్ ప్రాంతాలు, ట్రాఫిక్ నియంత్రణ చర్యలను వారు సమీక్షించారు. అలాగే సీసీ కెమెరాల ద్వారా నిఘా వ్యవస్థను బలోపేతం చేసి భద్రతను మరింత కట్టుదిట్టం చేశామని, వైద్య సేవల పరంగా కూడా ప్రత్యేక ఏర్పాట్లు చేయబడినట్లు అధికారులు తెలిపారు. ఎలాంటి ఆరోగ్య సమస్యలు తలెత్తినా వెంటనే చికిత్స అందించేందుకు మెడికల్ క్యాంపులు, అంబులెన్స్ సదుపాయాలు సిద్ధంగా ఉంచారు. అడవి ప్రాంతం కావడంతో అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనేందుకు ప్రత్యేక బృందాలను సిద్ధంగా ఉంచినట్లు, ఏమన్నా ఇబ్బందులు ఉంటే తెలుపాలని కలెక్టర్ భక్తులను కోరారు. భక్తులు సురక్షితంగా మరియు సౌకర్యవంతంగా జాతరలో పాల్గొనేలా అన్ని చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. జాతర మూడు రోజుల పాటు అధికారులు 24 గంటలు పర్యవేక్షణ కొనసాగిస్తారని, ఎలాంటి సమస్యలు తలెత్తినా వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. జిల్లా ఎస్పీ కూడా పోలీస్ సిబ్బందికి పలు సూచనలు చేస్తూ, ట్రాఫిక్ నియంత్రణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, భక్తుల రద్దీ ఉన్న ప్రాంతాల్లో అప్రమత్తంగా విధులు నిర్వహించాలని ఆదేశించారు. భద్రత పరంగా ఎటువంటి లోపాలు లేకుండా చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ పర్యటనలో జిల్లా అటవీ శాఖ అధికారి రేవంత్ చంద్ర, అదనపు కలెక్టర్ అమరేందర్, అచ్చంపేట ఆర్డిఓ యాదగిరి,తో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# శాంతితో పండుగలు జరుపుకుందాం

### ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి



ఉత్సవాల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి,మేయర్ గుమ్మల మమత

**మహబూబ్‌నగర్,ఏప్రిల్ 2 ప్రభాతవార్త :** హనుమాన్ జయంతి సందర్భంగా అప్పన్నపల్లి 3వ డివిజన్‌లోని శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో నిర్వహించిన ఉత్సవాలకు ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజలందరిపైనా స్వామి కృపా కటాక్షాలు ఉండాలని ఆకాంక్షించారు. భక్తి శ్రద్ధలతో శాంతియుతంగా పండుగలు జరుపుకోవాలని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు. అనంతరం ఆలయ అర్చకులు వేద ఆశీర్వాదాలు అందజేసి, తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, నగర మేయర్ గుమ్మాల మమత శ్రీనివాస్, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, మహబూబ్ నగర్ ఫస్ట్ పర్యవేక్షకులు గుండా మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

## కన్నుల పండుగగా శోభాయాత్ర

### జై హనుమాన్, జై శ్రీరామ్ నినాదాలతో మార్మోగిన జడ్చర్ల

### పాల్గొన్న మాజీ మంత్రి డా.సి. లక్ష్మారెడ్డి

**జడ్చర్ల, ఏప్రిల్ 2 ప్రభాతవార్త :** జడ్చర్ల పట్టణంలో హనుమాన్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా నిర్వహించిన శోభాయాత్ర కన్నులపండుగగా సాగింది. పట్టణ ప్రజలతో కలిసి శోభాయాత్ర లో మాజీ మంత్రి డా.సి.లక్ష్మారెడ్డి పాల్గొన్నారు. హనుమాన్ జయంతి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ర్యాలీలో మాజీ మంత్రి స్వయంగా ట్రాక్టర్ నడిపి,భక్తులతో కలిసి నృత్యం చేస్తూ ఉత్సాహం నింపారు. అందరికి హనుమాన్ జయంతి శుభాకాంక్షలు తెలియజేశారు. ర్యాలీలో డిఆర్ ఎస్ యువనేత చింోడు అభిమన్యు రెడ్డి, జడ్పీ మాజీ వైస్ చైర్మన్ కొడగల్ యాదయ్య, నాయకులు పిట్టల మురళి, పాలాది రామ్మోహన్, ప్రనిల్ చందర్, కోట్ల ప్రశాంత్ రెడ్డి, నంద కిషోర్, నాగిరెడ్డి, శ్రీశైలం యాదవ్, అంజిబాబు, శంకర్ నాయక్, విక్కీ,సూరి తదితరులు పాల్గొన్నారు.



శోభాయాత్రను ప్రారంభించి, కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి డా.సి. లక్ష్మారెడ్డి

## సన్న బియ్యం ఇస్తున్న చరిత్ర కాంగ్రెస్ ప్రభుత్వానిదే

### దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి



**దేవరకద్ర, ఏప్రిల్ 2 ప్రభాతవార్త:** దేశంలోనే రేషన్ ద్వారా పేదలకు సన్నబియ్యం ఇస్తున్న చరిత్ర కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందని దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా వార్త దినపత్రికతో మాట్లాడుతూ ప్రజల ఆహార భద్రత కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కీలక నిర్ణయాలు తీసుకుని, పేదలకు నాణ్యమైన సన్నబియ్యం అందించే విధానాన్ని అమలు చేసినట్టు తెలిపారు. ఈ చర్య ద్వారా సామాన్య ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడ్డాయని, సంక్షేమ పాలనలో కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ ముందుంటుందని అన్నారు. అదేవిధంగా రాష్ట్రంలోని ఒక కోటి 15 లక్షల కుటుంబాలకు భరోసానిస్తూ, ప్రతి కుటుంబానికి ఐదు లక్షల జీవిత భీమా కల్పిస్తూ, విప్లవాత్మక పథకానికి శ్రీకారం చుట్టామన్నారు. గత ప్రభుత్వం చేసిన అప్పులకు మిత్తి కట్టుకుంటూ ఒక్కొక్కటిగా ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేస్తున్నామన్నారు. ఇచ్చిన మాట మేరకు మహిళలకు ఆర్థిక స్వలంబన కల్పిస్తూ మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాలు కల్పించి ఇప్పటివరకు మహిళలకు 10 వేల కోట్ల రూపాయలు ఆదా చేశామన్నారు. పేద విద్యార్థులు పస్తులు ఉండొద్దన్న లక్ష్యంతో విద్యార్థులకు పౌష్టికాహారం అందించేలా జూన్ 2వ తేదీ నుండి ప్రభుత్వ పాఠశాలలో బ్రేక్ ఫాస్ట్ పథకాన్ని ప్రారంభిస్తున్నాం. ఇంటర్మీడియట్ విద్యార్థులకు కూడా మధ్యాహ్న భోజన పథకాన్ని విస్తరించామన్నారు. పదేళ్ల అధికారంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వం విద్యా వ్యవస్థను బ్రష్టు పట్టించారు. ఇచ్చిన హామీలే కాకుండా మేనిఫెస్టోలో ఇవ్వని ఎన్నో పథకాలు అమలు చేస్తున్న ప్రజా ప్రభుత్వానికి అండగా ఉండండి, ఆశీర్వదించండి, అని ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి అన్నారు.

## పరీక్ష సిబ్బంది హాల్ టికెట్లో వివరాలను పక్కాగా చూసుకోవాలి: కలెక్టర్



పరీక్ష కేంద్రాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ రిజ్వాన్ బాషా

**గద్వాల ఏప్రిల్ 2, ప్రభాతవార్త :** పదో తరగతి పరీక్ష రాసే విద్యార్థుల హాల్ టికెట్లను పక్కాగా సరిచూసుకొని పరీక్షా కేంద్రంలోకి అనుమతించాలని జిల్లాకలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సంబంధిత అధికారులను ఆదేశిం చారు. గురువారం గద్వాలలోని సరస్వతి ఉన్నత పాఠశాల పరీక్షా కేంద్రంను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, విద్యార్థులతో పాటు ఇన్విజిలేటర్లు ఎట్టి పరిస్థితుల్లో పరీక్షా కేంద్రాల్లోకి సెల్ ఫోన్స్, ఇతర ఎలక్ట్రానిక్ పరికరా లు తీసుకురాకుండా చూడాలన్నారు. విద్యార్థులకు కనీస మౌలిక సౌకర్యాలు కల్పించాలని, ముఖ్యంగా ప్రథమ చికిత్స కేంద్రం తప్పనిసరిగా పేర్కొన్నారు. వేసవి నేపథ్యంలో అవసరమైన విద్యార్థులకు అందించేందుకు ఓఆర్ఎస్ ద్రావణాన్ని సిద్ధంగా ఉంచాలన్నారు. పరీక్షా కేంద్రంలో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని ఈ సంద ర్భంగా సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ పర్యటనలో సంబంధిత పరీక్ష కేంద్రం అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ అభివృద్ధి అమలుపై గ్రామసభ : అల్వాల శిరీష

**మల్దకల్ ఏప్రిల్ 2, ప్రభాతవార్త:** మల్దకల్ మండల పరిధిలోని పెద్దపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో గురువారం స్పెషల్ ఆఫీసర్ మేఘన, పంచాయతీ కార్యదర్శి వేణుగోపాల్ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన సభ సర్పంచ్ పెద్దపల్లి అల్వాల శిరీష రాజశేఖర్ రెడ్డి, ఉప సర్పంచ్ లక్ష్మి నర్సిములు, అధ్యక్షతన గ్రామ సభ సమావేశం నిర్వహించారు. సమావేశాలో గ్రామ అభివృద్ధి ప్రణాళికా, రూప కల్పన, అమలుపై చర్చించి. ముందుగా శుభ్రత, పరి శుభ్రత కింద సీసీ రోడ్డు, మురికి కాల్వలు నిర్మించడంతో పాటు మిషన్ భగీరథ పైప్ లైన్ మరమ్మత్తులు, తీర్మానం, చేసినట్లు, అలాగే పెద్దపల్లి గ్రామాన్ని ఆదర్శ గ్రామం గా చేస్తానని సర్పంచ్ శిరీష తెలిపారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ మేఘన, కార్యదర్శి వేణుగోపాల్, వార్డు సభ్యులు, శివ, కిష్టన్న, సుజాత, పావని వెంకటేష్, అంజనమ్మ సవారీ, అంగన్వాడీ టీచర్లు, ఎఎన్ఎంలు, ఆశావర్కర్లు గ్రామస్తులు, అశోక్, మద్దిలేటి, రంగస్వామి, అంజి, ప్రభాకర్, పంపయ్య, ఈశ్వర్, శ్రీశైలం ప్రశాంత్, యువకులు పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## దేవరకద్ర మున్సిపాలిటీ అభివృద్ధి కోసం కృషి

### ప్రజా పాలన ప్రగతి ప్రణాళికల్లో భాగంగా వార్డ్ సభ



మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ దమయంతి గోవర్ధన్ రెడ్డి

**దేవరకద్ర, ఏప్రిల్ 2 ప్రభాతవార్త :** దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి దేవరకద్ర మున్సిపాలిటీ అభివృద్ధి కోసం ఎంతగానో కృషి చేస్తూ, నూతనంగా మున్సిపాలిటీలో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారని దేవరకద్ర మున్సిపల్ వైస్ చైర్మన్ యుగంధర్ రెడ్డి అన్నారు. దేవరకద్ర మున్సిపాలిటీలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళికల్లో భాగంగా వార్డు సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్మన్ దమయంతి గోవర్ధన్ రెడ్డి, వైస్ చైర్మన్ యుగంధర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణ ప్రగతి లో వార్డుసభలు కీలకమని ప్రజాసమస్యలను నేరుగా తెలుసుకునేందుకు ఈ ప్రణాళిక ఎంతగానో ఉపయోగపడుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నరేష్ బాబు, అధికారులు వార్డ్ కౌన్సిలర్లు ,స్థానిక నాయకులు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నేతన్న భరోసా చెక్కును అందజేసిన ఎమ్మెల్యే



చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి

**గద్వాల ఏప్రిల్ 2, ప్రభాతవార్త:** జిల్లా కేంద్రంలోని 16వ వార్డు పర్యటనలో భాగంగా చేనేత కార్మిక నేతన్నలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన చెక్కులను ఎమ్మెల్యే కృష్ణ మోహన్ రెడ్డి పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.... తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి చేనేత కార్మికుల కష్టాలను తెలుసుకొని, చేనేత కార్మికులకు అర్హులైన జియో టాక్ కలిగి ఉన్న ప్రతి ఒక్క నేతన్నకు ప్రభుత్వం నుండి ఆర్థిక సహాయం 6000 రూపాయలు అందజేస్తుందన్నారు. రైతులకు ఏ విధంగా ప్రభుత్వం ఆదుకుంటుందో అదే విధంగా చేనేత కార్మికులను కూడా ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ తుమ్మల జయలక్ష్మి నరసింహులు యాదవ్, జిల్లా డిసిసి అధ్యక్షుడు రాజీవ్ రెడ్డి, వైస్ చైర్మన్ శంకర్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్, కౌన్సిలర్ బాబర్, కౌన్సిలర్స్ వేదవతి వెంకటేశ్వర్ రెడ్డి, నాగశంకర్, రామలింగేశ్వర కాంమ్లే, చంద్రశేఖర్, గోవిందు, సత్యం , మాజీ కౌన్సిలర్స్ మురళి నరహరి శ్రీనివాసులు, మున్సిపల్ కమిషనర్, చేనేత కార్మికుల శాఖ అధికారి, వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ విష్ణు, ఆలయ కమిటీ డైరెక్టర్ అక్కల శ్రీనివాసులు నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ సభలో సమస్యల వెల్లువ

### - వెంచర్లపై ప్రత్యేకంగా నిఘా పెట్టాలి : సర్పంచ్



సమావేశంలో మాట్లాడుతున్న సర్పంచ్ పురుగుల యాదయ్య

**వంగూరు, ఏప్రిల్ 2 ప్రభాతవార్త:** గ్రామాల్లో నెలకొన్న సమస్యలను తెలుసుకొని సమస్యలను పరిష్కరించుకునేందుకు ప్రత్యేక ప్రణాళికను సిద్ధం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన గ్రామసభలకు సమస్యలు స్వాగతం పలికాయి. వంగూరు మండలంలోని 27 గ్రామ పంచాయతీలలో అధికారుల సమక్షంలో ఆయా గ్రామాల సర్పంచుల అధ్యక్షతన గ్రామసభలను కొనసాగించారు. గ్రామ సభకు హాజరైన ప్రజలు గ్రామాల్లో నెలకొన్న వివిధ సమస్యలను సభ దృష్టికి తీసుకువచ్చారు. ముఖ్యంగా వీధిలైట్ల ఏర్పాటు మురుగు కాల్వల నిర్వహణ సక్రమంగా లేకపోవడంతో దోమలు, వరహాలు సంచరించడంతో ప్రజలు రోగాల బారిన పడి నాన ఇబ్బందులకు గురవుతున్నారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా వంగూరు గ్రామ సర్పంచ్‌లకు యాదయ్య మాట్లాడుతూ గత ప్రభుత్వంలో చేసిన వెంచర్ల ఏర్పాటుపై అధికారులు ప్రత్యేక దృష్టిని సారించి గ్రామ పంచాయతీకి రావాల్సిన ప్లాట్లను అందించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. గ్రామంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించి ప్రజలకు అందుబాటులో ఉండి గ్రామ అభివృద్ధికి పాటుపడతానని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ బ్రహ్మచారి, విద్యుత్ శాఖ అధికారి మేఘనాథ్, ఉప సర్పంచ్ భాస్కర్, పలు శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, పాల్గొన్నారు.

## భూభారతి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి



భూ భారతి రికార్డులను పరిశీలిస్తున్న కలెక్టర్



స్టాక్ ను, బియ్యం కాంటను పరిశీలిస్తున్న కలెక్టర్

**గద్వాల, ఏప్రిల్ 02, ప్రభాతవార్త :** భూభారతి, ఇతర దరఖాస్తులను పెండింగ్ లో ఉంచవద్దని, త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సంబంధిత రెవెన్యూ అధికారులను ఆదేశించారు. గురువారం గద్వాల పట్టణంలోని ఆర్డీవో కార్యాలయంతో పాటు తహసిల్దార్ కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి సోమవారం ప్రజావాణికి కూడా వివిధ భూ సమస్యలపై ప్రజలు పెద్ద ఎత్తున వినతిపత్రాలు ఇస్తున్నారని, మండల స్థాయిలోనే రెవెన్యూ అధికారులు వివిధ దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలన్నారు. ఇనాం కేసులకు సంబంధించి ఎప్పటికప్పుడు హియరింగ్ చేస్తూ ఓఆర్ సి ఇవ్వాలన్నారు. అనంతరం కలెక్టర్ గద్వాల తహసిల్దార్ కార్యాలయంలోని సిబ్బంది హాజరు రిజిస్టర్ ను పరిశీలించారు. సెన్సస్ కార్యకలాపాలు, ప్రత్యేక ఓటరు జాబితా సమగ్ర సవరణ వేగవంతం కావాలన్నారు. అలాగే ఆయా కార్యాలయాల్లోని పలు విభాగాలను సందర్శించి పాత ఫైల్స్ ను క్లియరెన్స్ చేయాలని 99 రోజుల కార్యక్రమంలో ఆదేశించినప్పటికీ అలాగే ఉంచడం సరికాదన్నారు. పాత ఫర్నిచర్ ను తొలగించి కార్యాలయాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఈ సందర్భంగా కలెక్టర్ ఆదేశించారు. అనంతరం భూ సేకరణ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్‌గా గురువారం బాధ్యతలు చేపట్టిన కృష్ణతో పాటు ఆర్డీవో కార్యాలయ పరిపాలన అధికారిగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన నాగరాజు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ పర్యటనలో ఆర్డీవో శ్రీనివాసరావు, గద్వాల తహసిల్దార్ హరికృష్ణ, ఉప తహసిల్దారు శివకుమార్, ఇతర అధికారులు, తదితరులున్నారు.

**సన్నబియ్యంను సద్వినియోగం చేసుకోవాలి**

ప్రభుత్వం చౌక ధరల దుకాణాల ద్వారా తెల్ల రేషన్ కార్డు కలిగిన లబ్ధిదారులకు అందజేస్తున్న సన్నబియ్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని గంజిపేట రహదారిలో ఉన్న చౌక ధరల దుకాణాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా పంపిణీ పథకంలో భాగంగా ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా పేద ప్రజలకు ఉచితంగా సన్న బియ్యం పంపిణీ చేస్తోందన్నారు. వేసవి ఎండలను దృష్టిలో ఉంచుకొని లబ్ధిదారులు ఇబ్బంది పడకుండా ఏప్రిల్, మే, జూన్ నెలలకు సంబంధించిన బియ్యం కోటాను ఇదే నెలలో ఒకేసారి అందచేయడం జరుగుతుందన్నారు. దుకాణం పరిధిలోని తెల్లరేషన్ కార్డులు, అంత్యోదయ కార్డుల వివరాలను కలెక్టర్ సంబంధిత రేషన్ డీలర్ ను అడిగారు. అలాగే పలువురు లబ్ధిదారులతో మాట్లాడారు. లబ్ధిదారులకు బయోమెట్రిక్ వేలిముద్ర ద్వారా రేషన్ బియ్యం పంపిణీ పరిశీలించారు.

## అభివృద్ధి సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం..



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

**వెల్దండ, ఏప్రిల్2 ప్రభాతవార్త:** ప్రజల సంక్షేమం, అభివృద్ధే కాంగ్రెస్ పార్టీలక్ష్యమని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. 99 రోజుల ప్రజాపాలన ప్రగతిప్రణాళికలో భాగంగా గ్రామసభలు మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో గ్రామాల సర్పంచులు అధ్యక్షతన నిర్వహించారు. వెల్దండ మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో నిర్వహించిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో సర్పంచ్ మట్టయాదమ్మ వెంకటయ్యగౌడ్ అధ్యక్షతన నిర్వ హించిన సమావేశానికి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి హాజరై మాట్లాడుతూ మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు వెళుతుందని, సంక్షేమంలో గృహాలకు ఉచిత విద్యుత్తు, మహిళలకు బస్సు రవాణా సౌకర్యం, ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, సన్న బియ్యంతో పాటు మరెన్నో పథకాలను అందిస్తున్నామని, గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించి అభివృద్ధి పరుస్తున్నామన్నారు. కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షులు యెన్నం భూపతిరెడ్డి, ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు బచ్చు రామకృష్ణ, ఎంపీడీఓ కృష్ణయ్య, తహసిల్దార్ కార్తీక్ కుమార్, విద్యుత్ ఏడీ శంకరయ్య, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హరికిషన్‌నాయక్, ఉప సర్పంచ్ శ్రీను ముదిరాజ్, హౌసింగ్ ఏఈ పల్లవి, పంచాయతీ కార్యదర్శి గిరి, జీపిఓ కిషన్, ఏఈ సురేందర్‌రెడ్డి, వార్డు సభ్యులు కొండయ్య, మల్లేశ్వరి రంగనాథం, వాణి పురుషోత్తం చారి, కవిత, రమేష్, కిష్టాలు, వెంకటేష్, దేవేందర్, శేఖర్‌తో పాటు గ్రామస్తులు ప్రజలు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా హరికిషన్ నాయక్

**వెల్దండ, ఏప్రిల్ 2 ప్రభాతవార్త:** వెల్దండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా రాచూర్ తాండకు చెందిన మూడవత్ హరికిషన్ నాయక్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా హరికిషన్ నాయక్ మాట్లాడుతూ ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి సహకారంతో కాంగ్రెస్ పార్టీ బలో పేతానికి అన్ని విధాల కృషి చేస్తానన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లడానికి అందరిని సమన్వయం చేసుకొని ముందుకు సాగుతానన్నారు. మండల పార్టీ అధ్యక్ష పదవికి సహకరించిన ఎమ్మెల్యేకు, మండల నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## ఇండ్ల స్థలాన్ని గుర్తించాలని వినతి



తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేస్తున్న దృశ్యం

**వెల్దండ, ఏప్రిల్ 2 ప్రభాతవార్త:** వెల్దండ మండల పరిధిలోని కర్రేవానిపల్లి శివారులోనీ సర్వే నెం.19లో ఉన్న భూమిని ఇండ్ల స్థలాలను గుర్తించి తిమ్మినోనీ పల్లి, రాచుర్ తండా గ్రామ పంచాయతీకి కేటాయించాలని గ్రామస్థులు తహసిల్దార్ కార్తీక్‌కుమార్‌కు వినతి పత్రం అందజేశారు. గురువారం గ్రామ సభలో ఇళ్ల స్థలానికి సంబంధించిన భూమిని గ్రామ పంచాయతీకి అప్పజెప్పలని తీర్మానం చేసి వినతి పత్రం అందించారు. వినతి పత్రం అందజేసిన వారిలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు హరి కిషన్‌నాయక్, గ్రామస్తులు రమేష్, కిషన్, రమేష్ తదితరులు ఉన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికే గ్రామ సభలు...



వార్డు సభలో మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ నాగమణి

**ఆత్మకూర్ ఏప్రిల్ 2, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టినటువంటి ప్రజా పాలన 99 రోజుల ప్రణాళికలో భాగంగా ఏర్పాటు చేసిన గ్రామసభలు ప్రజా సమస్యల పరిష్కారం చేయడానికినని ఆత్మకూరు మున్సిపల్ చైర్ పర్సన్ నాగమణి వైస్ చైర్మన్ నల్లగొండ శ్రీనివాసులు మున్సిపల్ కమిషనర్ శశిధర్ తదితరులు వెల్లడించారు. గురువారం రోజు మున్సిపల్ కేంద్రమైన ఆత్మకూరు పట్టణంలో వార్డుల వారీగా ఏర్పాటు చేసినటువంటి గ్రామసభల కార్యక్రమానికి మున్సిపల్ చైర్మన్ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా చైర్మన్ నాగమణి మాట్లాడుతూ పట్టణ అభివృద్ధి కోసం రహదారుల ఏర్పాటులో భాగంగా ఇటీవల ఆత్మకూరు నుండి అమరచింతకు వెళ్లే ప్రధాన రహదారిపై డబ్బాల తొలగింపు చేపట్టడమే కాకుండా పట్టణంలోని ప్రధాన సమస్యల పరిష్కారం కోసం యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టినట్లుగా తెలిపారు. రహదారుల నిర్మాణం కోసం ఇప్పటికే 15 కోట్ల నిధులను రాష్ట్ర పాడి పరిశ్రమ అభివృద్ధి శాఖ మంత్రివర్యులు వాకిటి శ్రీహరి కేటాయించిన నేపథ్యంలో పనులు ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటున్నామని రానున్న వేసవికాలంలో మంచినీటి ఎద్దడి తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నట్లుగా తెలిపారు. ప్రజా పాలన 99 రోజుల ప్రణాళికలో భాగంగా భవిష్యత్తులో చేపట్టబోయే పనులను కూడా రూపకల్పన చేసి మంత్రి వాకిడి శ్రీహరి అన్నదండలతో అభివృద్ధి కొనసాగించడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లుగా ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు మార్కెట్ కమిటీ చైర్మన్ రహమతుల్లా మున్సిపల్ కౌన్సిలర్లు దండు శ్రీనివాసులు, జుబేదాబేగం, శంకరమ్మ, జిందే జ్యోతి శ్రీనివాసులు, భరత్, కోట్ల తిరుపతయ్య తదితరులతో పాటుగా పలువురు అధికారులు పాల్గొన్నారు.

## 16వ వార్డులో పట్టణ ప్రకృతి వనం ప్రారంభోత్సవం

### బస్తీ దవాఖాన కు భూమి పూజ చేసిన ఎమ్మెల్యే



బస్తీ దవాఖానకు భూమి పూజ చెస్తున్న ఎమ్మెల్యే కృష్ణ మోహన్ రెడ్డి

**గద్వాల ఏప్రిల్ 2, ప్రభాతవార్త :** జిల్లా కేంద్రంలోని 16 వార్డులో పట్టణ ప్రకృతివనం ప్రారంభోత్సవానికి, బస్తీ దవాఖాన భూమి పూజ కార్యక్రమానికి ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ముఖ్యతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పట్టణ ప్రకృతి వనం పార్కును ఎమ్మెల్యే ప్రారంభించి అనంతరం పల్లె దవఖానకు భూమి పూజ చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ....గద్వాల పట్టణం లోని ప్రతివార్డ్‌లో పట్టణ ప్రకృతి వనం ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. వార్డులోని ప్రజలు చిన్న పిల్లలు పెద్దలు కాసేపు ప్రశాంతంగా గడపడానికి పార్కు లో మంచి పచ్చని ఆహ్లాదకరమైన వాతావరణాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని, పెద్దలు వాకింగ్ చేయడానికి యోగ చేయడానికి ఎంతో ఉపయోగకరంగా ఉందని, పిల్లలకు కూడా ఆడుకోడానికి అన్ని రకాల హంగులతో పార్కును ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ప్రజలకు వైద్య పరంగా ఎలాంటి ఇబ్బంది లేకుండా అన్ని విధాలుగా ప్రజల ఆరోగ్య, క్షేమంగా ఉండాలని లక్ష్యంతో ప్రభుత్వం బస్తీ దవఖాన నిర్మాణం చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసీసీ జిల్లా అధ్యక్షులు రాజీవ్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ జానకి రామ్ సాగర్, చైర్ పర్సన్ తుమ్మల జయలక్ష్మి నరసింహులు యాదవ్, వైస్ చైర్మన్ శంకర్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్, కౌన్సిలర్ బాబర్, కౌన్సిలర్స్ వేదవతి వెంకటేశ్వర్ రెడ్డి, నాయకులు నాగ శంకర్, చంద్రశేఖర్, గోవిందు, రామలింగేశ్వర కాంమ్లే, సత్యం , మాజీ కౌన్సిలర్స్ మురళి నరహరి శ్రీనివాసులు, వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ విష్ణు, ఆలయ కమిటీ డైరెక్టర్ అక్కల శ్రీనివాసులు నాయకులు సాయి శ్యామ్ రెడ్డి, బంగి సుదర్శన్, రామయ్య శెట్టి, కురుమన్న లక్ష్మన్న, బీచుపల్లి, రంగారెడ్డి గంజిపేట మధు, రమేష్ రెడ్డి, వినోద్, కేశవరెడ్డి, సుధాకర్ రెడ్డి, ఇలియాస్, శ్రీధర్, మధు రామకృష్ణ, యోగి, నవీన్, తదితరులు పాల్గొన్నారు.

## మద్యనిషేధం చేపట్టాలని పోరు బాటలో పెనిమిళ్ళ గ్రామ సర్పంచ్

**ఉప్పునుంతల, ఏప్రిల్ 2 ప్రభాతవార్త :** తమ గ్రామంలో మద్య నిషేధం చేపట్టాలని పెనిమిళ్ళ గ్రామ సర్పంచ్ మెడసాని శ్రీలత విజేందర్ రెడ్డి , మహిళా సంఘాల ఆధ్వర్యంలో బుధవారం రాత్రి భారీ ర్యాలీ నిర్వహించారు. తమ గ్రామంలో మద్యపానం నిషేధం చేపట్టాలని, బెల్టు షాపులను రద్దు చేయాలని కోరుతూ గ్రామం లో మహిళాలతో ర్యాలీ నిర్వహించారు. పెనిమిళ్ళ గ్రామం మద్యపాన రహిత గ్రామంగా ఏర్పడాలని సర్పంచ్ పిలుపునిచ్చారు. గ్రామంలో ఎవరు మద్యం అమ్మ కూడదని, బెల్ట్ షాపులు నడువద్దంటూ నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు.

## మండల పార్టీ అధ్యక్షుడుగా కర్నే లక్ష్మీ నారాయణ

**ఉప్పునుంతల, ఏప్రిల్ 2 ప్రభాతవార్త :** మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గా, కంసానిపల్లి మాజీ సర్పంచ్ సీనియర్ న్యాయవాది కర్నే లక్ష్మీనారాయణకు బాధ్యతలు అప్పగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ నాపై నమ్మకంతో అప్పగించిన బాధ్యతలను తు చా తప్పకుండా పాటిస్తానని అయన ప్రకటించారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని నిర్వహించిన గ్రామసభలు జరిగిన అనంతరం శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. మండల కేంద్రమైన ఉప్పునుంతలలో టి పిసిసి ఉపాధ్యక్షుడు, నాగర్ కర్నూల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, అచ్చంపేట ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణ తో పాటు పార్టీల నాయకులు ఘనంగా సన్మానించారు. అదే విధంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడుగా ఎన్నికైన కట్ట అనంతరెడ్డి ని శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రెండవ రోజు ఘనంగా షిరిడి సాయిబాబా విగ్రహ ప్రతిష్టాపన

### హనుమాన్ జన్మదినోత్సవం సందర్భంగా విగ్రహాల ఊరేగింపు

### ఎంతో శోభాయమానంగా సాగిన శోభాయాత్ర





షిర్డీసాయి విగ్రహ ఊరేగింపు నిర్వహిస్తున్న దృశ్యం

**దామరగిద్ద, ఏప్రిల్ 2 ప్రభాతవార్త :** దామరగిద్ద మండల కేంద్రంలోని సజనాపూర్ రోడ్డులో నిర్వహిస్తున్న షిరిడి సాయిబాబా విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవంలో భాగంగా రెండో రోజు కార్యక్రమాలు గురువారం ఘనంగా జరిగాయి. హనుమాన్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని విగ్రహాలను గ్రామ పురవీధుల గుండా ఊరేగిస్తూ శోభాయాత్ర నిర్వహించారు. ఈ ఊరేగింపు ఎంతో



హనుమాన్ శోభాయాత్ర నిర్వహిస్తున్న దృశ్యం

భక్తిశ్రద్ధలతో శోభాయమానంగా సాగింది. ఈ సందర్భంగా ప్రతిష్టాత్మకంగా ప్రతిష్ఠించనున్న విగ్రహమూర్తులకు పూజ నిర్వాహకులు వన్నాడి విజయలక్ష్మి-వెంకటప్ప దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆంజనేయస్వామికి ఉదయం నుంచే విశేష పూజలు, మహా నైవేద్యం, మహా మంగళహారతి నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. ఊరేగింపు అనంతరం ప్రదేశ పూజలు, ధాన్యాధివాసం, శయ్యాధివాసం, పుష్పాధివాసం, ఫలాధివాసం వంటి కార్యక్రమాలను వేద పండితులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ మహోత్సవంలో గ్రామ ప్రజలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే



వివాహానికి హాజరైన ఎమ్మెల్యే జిఎంఆర్

**దేవరకద్ర ,ఏప్రిల్ 2 ప్రభాతవార్త:** నూతనంగా వివాహ బంధంలోకి అడుగుపెట్టిన వధూవరులను దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి హృదయపూర్వకంగా ఆశీర్వదించారు. ఈ సందర్భంగా దేవరకద్ర మండలం గోపులాపూర్ గ్రామానికి చెందిన ఎర్రోళ్ల ఆంజనేయులు కుమారుడు వివాహానికి హాజరై, నూతన వధూవరులను ఆశీర్వదించి, దంపతులు ఆనందంగా సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. వారి కుటుంబాలకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, సమాజానికి ఆదర్శంగా నిలవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్గనైజింగ్ సెక్రటరీ అరవింద్ కుమార్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ యుగంధర్ రెడ్డి, గురకొండ నాయకులు ఉసనప్ప, జాకీ, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థిని కొట్టిన ఉపాధ్యాయుడు సస్పెండ్


మాట్లాడుతున్న విజిలెన్స్ అధికారులు

**నారాయణపేట, ఏప్రిల్ 2 ప్రభాతవార్త :** నారాయణపేటలోని జిల్లా కేంద్రంలోని మైనారిటీ గురుకుల పాఠశాలలో ఆరవ తరగతి విద్యార్థిని విచక్షణ రహితంగా కొట్టిన ఘటనలో టీజీటీ ఇంగ్లీష్ ఉపాధ్యాయుడు జహంగీర్‌ను అధికారులు సస్పెండ్ చేశారు. నైట్ డ్యూటీలో ఉన్న సమయంలో జహంగీర్, అయాన్ అనే విద్యార్థిని తీవ్రంగా కొట్టడంతో అతనికి వీపు, కడుపు భాగాల్లో గాయాలయ్యాయి. ఈ ఘటనపై ఆగ్రహం వ్యక్తం చేసిన విద్యార్థి తల్లిదండ్రులు, బంధువులు పాఠశాలకు చేరుకుని ప్రిన్సిపాల్ ఖాజా మహబూబ్ ఖాన్‌కు ఫిర్యాదు చేశారు. దీంతో ఆర్ఎల్సీ ఖాజా బహుద్దీన్, విజిలెన్స్ అధికారులు హుటాహుటిన పాఠశాలకు చేరుకుని ఘటనపై విచారణ చేపట్టారు. విచారణ అనంతరం ఉపాధ్యాయుడు జాహంగీర్‌ను విధుల నుండి తక్షణమే సస్పెండ్ చేసినట్లు తెలిపారు.

## ప్రజా పాలన ప్రగతి ప్రణాళికల్లో భాగంగా గ్రామసభలు

- గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి:
- కౌకుంట్ల సర్పంచ్ నరేష్ కుమార్, పేరూరు సర్పంచ్ శృతి అరవింద్‌రెడ్డి


మాట్లాడుతున్న గ్రామ సర్పంచ్ నరేష్ కుమార్

**దేవరకద్ర, ఏప్రిల్ 2 ప్రభాతవార్త:** కౌకుంట్ల మండల కేంద్రంలోని వివిధ గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తుందని కౌకుంట్ల సర్పంచ్ నరేష్ కుమార్, పేరూరు సర్పంచ్ శృతి అరవింద్ రెడ్డి అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళికల్లో భాగంగా నిర్వహించిన గ్రామ సభలలో కౌకుంట్ల సర్పంచ్, పేరూరు సర్పంచ్ పాల్గొని, గ్రామాభివృద్ధి పట్ల తమ కట్టుబాటును మరోసారి చాటి చెప్పారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజాపాలన ప్రగతి ప్రణాళికల్లో భాగంగా గ్రామ అభివృద్ధికి సంబంధించిన పలు అంశాలపై చర్చించి, ప్రభుత్వ పథకాలఅమలుపై ప్రజలకు అవగాహన కల్పించారు. గ్రామ అభివృద్ధి ప్రజా సమస్యల పరిష్కారం సంక్షేమ పథకాల సమర్థవంతమైన అమలు పారదర్శక పాలన వంటి ముఖ్యాంశాలపై విస్తృతంగా చర్చించారు. గ్రామ ప్రజల అభిప్రాయాలను సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేస్తామని సర్పంచులు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్లు ఎంపీడీవో శివప్రసాద్ ,తహసిల్దార్ సుందర్ రాజ్, పంచాయతీ కార్యదర్శులు బుచ్చన్న, అశోక్, జిల్లా ప్రధాన కార్యదర్శి కిషన్ రావు, ఆర్గనైజింగ్ సెక్రటరీ అరవింద్ కుమార్ రెడ్డి, వైద్య అధికారి రాధిక, రఘువరన్, ఉప సర్పంచులు రాములు, లక్ష్మీ శ్రీకాంతరావు, విద్యుత్ ఏఈ, వార్డు సభ్యులు అంగన్‌వాడి సిబ్బంది, ఆశా కార్యకర్తలు, మహిళా సంఘాల ప్రతినిధులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## బస్వాయిపల్లి,జీనుగురాలలో గ్రామసభలు


మాట్లాడుతున్న జీనుగురాల సర్పంచ్ నాగమ్మ సాయిలు

**దేవరకద్ర,ఏప్రిల్ 2 ప్రభాతవార్త:** ప్రజా పాలన ప్రగతి ప్రణాళికల్లో భాగంగా దేవరకద్ర మండల పరిధిలోని బస్వాయి పల్లి, జీనుగురాల, గ్రామాలలో గ్రామ సభలు విజయవంతంగా నిర్వహించారు. మండల స్పెషల్‌ఆఫీసర్ ఆర్డబ్ల్యూఎస్ కీర్తి, చేనేత పరిశ్రమల శాఖ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 6గ్యారంటీలు, వివిధ సంక్షేమ పథకాలు 99 రోజుల కార్యచరణ గురించి గ్రామ ప్రజలకు వివరించారు. గ్రామలలో ఇప్పటికే చేపట్టిన అభివృద్ధి పనులు మరియు భవిష్యత్ కార్యాచరణ పై గ్రామ సభలలో చర్చించి, పలు కీలక తీర్మానాలు ఆమోదించారు. ఈ కార్యక్రమంలో జీనుగురాల సర్పంచ్ నాగమ్మ సాయిలు, ఉపసర్పంచ్ నరహరి, బస్వాయిపల్లి సర్పంచ్ శివ కుమార్, ఉపసర్పంచ్ గోవర్ధన్, పంచాయతీ కార్య దర్శులు, ఆశా వర్కర్లు అంగన్‌వాడి కార్యకర్తలు పాఠశాల ఉపాధ్యాయులు, విద్యుత్ అధికారులు, మహిళా సంఘ నాయకురాలు, వివోఏలు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే గ్రామసభ

- కౌకుంట్ల మండల అధ్యక్షులు రాఘవేందర్ రెడ్డి


గ్రామసభలు మాట్లాడుతున్న రాఘవేందర్ రెడ్డి

**దేవరకద్ర, ఏప్రిల్ 2 ప్రభాతవార్త:** ప్రజా సమస్యల పరిష్కారమే గ్రామసభ ప్రధాన లక్ష్యం అని, గ్రామ సభలో ప్రజలు తమ సమస్యలను నేరుగా వెల్లడించే అవకాశం పొందుతారని కౌకుంట్ల మండల అధ్యక్షులు రాఘవేందర్‌రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణ ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా గురు వారం కౌకుంట్ల మండలం, ఇస్రంపల్లి గ్రామంలో సర్పంచ్ గొల్లకృష్ణయ్య, ఉపసర్పంచ్ సలాంతో కలిసి ,గ్రామ సభ కార్యక్రమంలో పాల్గొన్న కౌకుంట్ల మండల అధ్యక్షులు రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ దేశంలోనే రేషన్ కార్డు ద్వారా పేదలకు సన్న బియ్యం ఇస్తున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమే అన్నారు. పదేళ్ల అధికారంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వం ఇస్రంపల్లి గ్రామంలో ఒక్క డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఇవ్వలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన మొదటి విడతలోనే 17 ఇండ్లకు గాను, 15ఇండ్లు నిర్మాణంలో ఉన్నాయని,ఈ ఏప్రిల్‌లో రెండో విడత ఇండ్లు ఇస్తామన్నారు. గ్రామపంచాయతీ భవనం, మహిళా మండల సంఘం భవనం నిర్మాణంలో ఉన్నాయని రాఘవేందర్‌రెడ్డి అన్నారు. గ్రామంలో ఇప్పటికే చేపట్టిన అభివృద్ధి పనులు డ్రైనేజీ సీసీ రోడ్లు, ఇందిరమ్మ ఇల్లు గ్రామసభలో ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి, అంగన్వాడీ కేంద్రం సిబ్బంది, ఆశ వర్కర్లు, బుక్ కీపర్, మహిళా మండల అధ్యక్షురాలు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, గ్రామ ప్రజలు, యువకులు, తదితరులు పాల్గొన్నారు.

## కౌకుంట్లలో హనుమాన్ జయంతి

**దేవరకద్ర, ఏప్రిల్2 ప్రభాతవార్త:** కౌకుంట్ల మండల కేంద్రంలో హనుమాన్ జయంతి పర్వదినాన్ని భక్తులు ఘనంగా నిర్వహించారు. ఆలయాలలో ప్రత్యేక పూజలు అభిషేకాలు హోమాలు నిర్వహించి శ్రీ హనుమంతుడు ఆశీస్సులు పొందారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని భజనలు కీర్తనలు చేశారు. కౌకుంట్ల మండల కేంద్రంలోని కౌకుంట్ల, ఇస్రంపల్లి ,గోపన్ పల్లి, ప్రాంతాలలో శోభయాత్రలు నిర్వహించి, ఆధ్యాత్మిక వాతావరణాన్ని సృష్టించారు. అనంతరం హనుమాన్ జయంతిని పురస్కరించుకుని పురవిధుల నుండి ఆంజనేయ స్వామివారిని ఊరేగింపు భజనలతో ప్రజలు శాంతి, సౌభ్రాతృత్వం నెలకొనాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో చెన్నకేశవ స్వామి భజన మండలి సభ్యులు, గ్రామ ప్రజలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీవెంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల్లో జిఎంఆర్


శ్రీవెంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే జిఎంఆర్

**దేవరకద్ర, ఏప్రిల్2 ప్రభాతవార్త:** దేవరకద్ర నియోజకవర్గ కేంద్రంలోనిచిన్న చింతకుంట మండలం, బండర్ పల్లి గ్రామంలో కొలువైన శ్రీశ్రీశ్రీ అలివేలు మంగమ్మ, పద్మావతి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని, ప్రత్యేక పూజలలో దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం గుండ్ల శేఖర్, ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమంలో కోట్ల ఎల్లప్ప గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొని శుభా కాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మొగిలన్న, డా. జానకి రాములు, జంగం రవి, తిరుపతయ్య,డోకుర్ రాము, నారాయణ, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## సర్దార్ సర్వాయి పాపన్న ఆశయాలను కొనసాగిద్దాం

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఏప్రిల్ 2 ప్రభాతవార్త:** సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆశయాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి ఆయన అడుగుజాడల్లో నడవాలని ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుల్ల రాజేష్ రెడ్డి అన్నారు. గురువారం నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 316వ వర్ధంతి సందర్భంగా ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుల్ల రాజేష్‌రెడ్డి మాట్లాడుతూ బహుజన రాజాధికారం కోసం కృషి చేసి నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాడిన వీరుడిగా ఖ్యాతి గడించారని, బీసీ కులాలను కలుపుకొని ముందుకు సాగుతూ బహుజన రాజ్య స్థాపనకు పాటుపడ్డ వ్యక్తి సర్వాయి పాపన్న గౌడ్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ చైర్మన్ తీగల సునేంద్ర, మాజీ ఎమ్మెల్యే మోహన్ గౌడ్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు పకిరయ్య గౌడ్, జిల్లా అధ్యక్షుడు మల్లయ్య గౌడ్, వెంకటయ్య గౌడ్, నారాయణ గౌడ్, శ్రీధర్ గౌడ్ పాల్గొన్నారు.

## జెండా మోసిన కార్యకర్తలకు నిరాశే మిగిలింది

- ఒకే సామాజిక వర్గానికి కీలక పదవులు
- వలస వచ్చిన వారికే సముచిత స్థానామా...?


వంగూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా నియమితులైన చిమ్ముల రాజశేఖర్ రెడ్డి

**వంగూరు, ఏప్రిల్ 2 ప్రభాతవార్త:** రాష్ట్ర ముఖ్యమంత్రి స్వంత మండలం వంగూరులో కాంగ్రెస్ పార్టీ పదవుల కేటాయింపుల్లో సామాజిక న్యాయం, మొదటి నుండి పార్టీకి పనిచేసిన కార్యకర్తలకు అన్యాయం జరిగిందనే గుసగుసలు వినిపిస్తున్నాయి. గతవారం ప్రకటించిన జిల్లా డీసీసీ జాబితాలో వంగూరు మండలం కొండారెడ్డిపల్లి గ్రామనికి చెందిన పులిజాల కృష్ణరెడ్డిని జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎంపిక చేశారు. బుధవారం ప్రకటించిన పీసీసీ అధ్యక్షుల జాబితాలో వంగూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా చిమ్ముల రాజశేఖర్‌రెడ్డిని ప్రకటించారు. మండలంలోని పార్టీ రెండుకీలక పదవులలో ఒకే సామాజిక వర్గానికి(రెడ్డి) కట్టబెట్టడం చూసిన కార్యకర్తలు, నాయకులు అంతర్మథనంలో పడ్డారు. ఇన్ని రోజులు పార్టీనే నమ్ముకొని ఉన్న మాకు పార్టీలో ఎలాంటి సముచిత స్థానం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కీలక పదవులు దక్కించుకున్న ఇరువురు రాష్ట్రంలో, నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత పార్టీలో చేరారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో పులిజాల కృష్ణారెడ్డి, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులుగా, చిమ్ముల రాజశేఖర్‌రెడ్డి, రంగాపూర్ సింగిల్ విండో చైర్మన్‌గా పని చేశారు. వెల్దండ మండలంలో 2 పార్టీ కీలక పదవులు వలన నాయకులకు కేటాయించడంతో పార్టీని కష్టకాలంలో ముందుకు నడిపించి ఎమ్మెల్యే గెలుపుకు అహర్నిశలు పాటుపడి ఎమ్మెల్యేగా గెలిపించుకొని సంబరపడ్డారు. నాటి నుంచి నేటివరకు జెండాను మోస్తూ వస్తున్న కార్యకర్తలు తీవ్ర నిరాశకు గురయ్యారు. గ్రామ పంచాయతీ ఎన్నికలలో వంగూరుమండలంలో ఓటు బ్యాంకు ఉన్న వర్గాలకు, సీనియర్ కార్యకర్తలకు, నాయకుల అభిప్రాయాలకు ప్రాధాన్యత ఇవ్వకుండా ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకోవడంతో మండలంలోని చాలా గ్రామాలలో ప్రతిపక్ష బిఆర్ఎస్ పార్టీ బల పరిచిన అభ్యర్థులు,కాంగ్రెస్ రెబల్‌గా పోటీచేసిన వారే గెలిచారు. ముఖ్యమంత్రి స్వంత మండలం వంగూరులో ఎమ్మెల్యే బలపరిచిన అభ్యర్థులు కాకుండ పార్టీ రెబల్ అభ్యర్థులు, ఇతర పార్టీకి చెందిన వారు మండలంలో చాలా గ్రామాలలో గెలుపొందారు. ముఖ్యమంత్రి స్వంత మండలం కావడం, ప్రధాన ప్రతి పక్షం బిఆర్ఎస్‌కు ఇక్కడ బలమైన లీడర్ లేకున్నా ప్రతిపక్షం బాగా పుంజుకుంటుంది. గత రాజకీయ చరిత్రను గమనిస్తే గత 30 సంవత్సరాలనుండి ఎప్పుడు కుడా కాంగ్రెస్ పార్టీకి మండలంలో మెజారిటీ రాలేదు. కాని సీఎం మన మండల వాసి కావడంతొ ఎమ్మెల్యే, ఎంపీ ఎన్నికలలో పార్టీలకతీతంగా ఓట్లు వేయడంతో కాంగ్రెస్ పార్టీకి మండలంలో ఎప్పుడు లేనివిధంగా మెజారిటీ వచ్చింది. కానీ గ్రామ పంచాయతీ ఎన్నికల నాటికి అధిష్టానం పొరపాట్ల వల్ల మళ్ళీప్రతి పక్ష పార్టీ బిఆర్ఎస్ పుంజుకుందనే చెప్పుకోవచ్చు. గత 10సంవత్సరాలు కాంగ్రెస్ పార్టీ అధికారంలో లేకున్నా పార్టీని అంటిపెట్టుకొని పార్టీ కార్యక్రమాలను ప్రజల వద్దకు తీసుకెళ్ళి, వివరించి గెలుపుకు కృషి చేశారు. పార్టీ ప్రతి పక్షంలో ఉన్నప్పుడు మిట్ట సదగోడు గ్రామానికి చెందిన పాండురంగారెడ్డి, కాంగ్రెస్ మండల ప్రచార కమిటీ చైర్మన్‌గా కొనసాగి ఆయనకు తోడుగామండల పార్టీ అధ్యక్షులుగా కొనసాగుతున్న పండిత్‌రావును కలుపుకొని అన్ని వర్గాలను సమన్వయం చేస్తూ పార్టీని ఏకతాటిపైనడిపించారు. నేడు పాండురంగారెడ్డిలేని లోటు మండల పార్టీలో స్పష్టంగా కనిపిస్తుంది. మండల కాంగ్రెస్ పార్టీ వర్గాలుగా చీలిపోయి జరగనున్న స్థానిక ఎన్నికలలలో పెను మార్పులకు అవకాశం కల్పించే దిశగా కొనసాగుతుందనే చెప్పు కోవచ్చు.

## విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికి తీయాలి

- మక్తల్ మాజీ ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి


మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి

**ఆత్మకూర్ ఏప్రిల్ 2, ప్రభాతవార్త:** ప్రస్తుత సమాజంలో పాఠశాల స్థాయి నుంచే విద్యార్థినీ విద్యార్థుల్లో సృజనాత్మకత శక్తిని వెలికి తీసేందుకు ఉపాధ్యాయ బృందం కృషి చేయాలని మక్తల్ మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి అన్నారు. మున్సిపల్ కేంద్రమైన ఆత్మకూరు పట్టణంలోని ఎమ్.వి.రామన్ పాఠశాలలో గత నాలుగు రోజులుగా నిర్వహిస్తున్నటువంటి సమగ్ర విద్యా విజ్ఞాన ముగింపు కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత పోటీ ప్రపంచంలో విద్యార్థిని విద్యార్థులు లక్ష్యాలను నిర్దేశించుకుని చదవాలని తతనగుణంగా తల్లిదండ్రులతో పాటు సమాజానికి సేవ చేసే విధంగా ఉన్నత చదువులు ఉపయోగపడాలని ఆయన విజ్ఞప్తి చేశారు. మారుమూల ప్రాంతంలో వెలసినటువంటి ఎన్వి రామన్ పాఠశాల యాజమాన్యం కార్పొరేట్ స్థాయిలో విద్యార్థిని విద్యార్థులు తీర్చిదిద్దడమే లక్ష్యంగా పనిచేయడం అభినందనీయమన్నారు. ముగింపు కార్యక్రమంలో సాంస్కృతిక కార్యక్రమాలు విద్యార్థిని విద్యార్థులను ప్రదర్శనలు విశేషంగా ప్రజలను ఆకట్టుకున్నాయి. ఈకార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం శ్రీధర్‌గౌడ్, ఆత్మకూరు మాజీ ఎంపీపీ బంగారు శ్రీనివాసులు, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు రవికుమార్ యాదవ్ ,ఉమ్మడి జిల్లా విద్యార్థి విభాగం నాయకులు నరేష్‌రెడ్డి, మాజీ కోఆప్షన్ సభ్యులు రియాజ్ అలీ ,బాలరాజు,ఉపాధ్యాయబృందం తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన గ్రామసభలు

- సంక్షేమ పథకాలపై ప్రజల హర్షం
- ఎంపీడీవో జయరాం నాయక్


మాట్లాడుతున్న ఎంపీడీవో జయరాం నాయక్

**నవాబ్‌పేట, ఏప్రిల్2, ప్రభాతవార్త:** రాష్ట్రవ్యాప్తంగా జరిగిన ప్రజా పాలనలో భాగంగా గ్రామసభలు నవాబుపేట మండల వ్యాప్తంగా ప్రశాంతంగా ముగిశాయి. సంక్షేమ పథకాలపై ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని ఎంపీడీవో జయరాం నాయక్ తెలిపారు. ఉచిత కరెంటు, ఇందిరమ్మ ఇండ్లు, స్త్రీలకు ఫ్రీ బస్సు,రూ.500 కే సిలిండర్ పేదలు సంక్షేమ పథకాలను వరంగా స్వీకరిస్తున్నారని, గ్రామాలకు విడుదల చేసిన జిపి నిధులపై అక్కడక్కడ కొన్ని సలహాలు సూచనలు అభ్యర్థనలు వచ్చాయని, వాటిని పరిశీలించి పరిష్కారంత్వరలోనే చూపబడతాయని ఈ సందర్భంగా తెలియజేశారు. గ్రామాలలో అండర్ డ్రైనేజీ సిసి రోడ్లు వీధిలైట్లు చాలా గ్రామాలలో అవసరం ఉన్నచోట నిధులు సర్పంచ్, గ్రామస్తులు వార్డ్ మెంబర్ల సమక్షంలో ఆమోదం పొంది, గ్రామ అభివృద్ధికి నిధులు కేటాయించాలని సభ్యుల సమక్షంలో ఆమోదం తెలిపారని, గ్రామ అభివృద్ధిలో ప్రజాప్రతినిధులతో పాటు గ్రామస్తులు భాగస్వాములు అయి గ్రామాన్ని అభివృద్ధి పథంలోకి నడిపించ దానికి ప్రజలు అధికారులకు సర్పంచ్‌లకు సహకరించాలని ఆయన సూచించారు. అక్కడక్కడ కొన్ని గ్రామాలలో రసాభాసగా కనిపించిన చివరకు సద్దుమణిగి గ్రామ నాయకుల చొరవతో సమ రసింగ సమస్యలు పరిష్కరించు కున్నారు. మండల వ్యాప్తంగా 42గ్రామ పంచాయతీలకు గ్రామ సభలో నిర్వహించగా మండల వ్యాప్తంగా సజావుగా సభలు నిర్వహించారని సహకరించిన గ్రామస్తులకు ప్రజాప్రతినిధులకు ధన్యవాదాలు తెలియజేశారు.

## వార్డు సభల ద్వారా సమస్యల పరిష్కారం

**మున్సిపల్ చైర్ పర్సన్ బృంగి రత్నమాల ఆనంద్ కుమార్**


వార్డు సభలో సమస్యల వినతులను స్వీకరిస్తున్న దృశ్యం

**కల్వకుర్తి, ఏప్రిల్ 2 ప్రభాతవార్త:** ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా మునిసిపాలిటీ పరిధిలోని 22 వార్డులలో వార్డు సభలు నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ చైర్ పర్సన్ బృంగి రత్నమాల ఆనంద్ కుమార్ తెలిపారు. మున్సిపాలిటీ పరిధిలోని 2,3,7,8, 9, 10, 12, 13, 16, 17, 18,20,21,22 వార్డులలో జరిగిన వార్డు సభలలో వైస్ చైర్మన్‌తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తులను స్వీకరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలగురించి ప్రజలకు వివరించడమే కాకుండా ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, గృహజ్యోతి తదితర పథకాలకు సంబంధించి దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు తెలిపారు. కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణ రెడ్డి సహకారంతో కల్వకుర్తి పట్టణ అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి చిమ్ముల శ్రీకాంత్ రెడ్డి, కౌన్సిలర్‌లు కోడెల లలిత గణేష్‌యాదవ్, చిత్తారి ఎల్లమ్మ శ్రీనివాసులు, షేక్ ఎజాస్, గుర్రాల జ్యోతి, నరసింహ, పసుల లలిత, నాజియా మక్బుల్, చిమ్ముల లలిత శ్రీకాంత్‌రెడ్డి, మబ్బు రామరాజు, కొల్లూరు రాజేష్ కుమార్, పార్టీ నాయకులు వార్డ్ ఆఫీసర్లు పాల్గొన్నారు.

## భూత్పూర్‌లో జోరుగా గ్రామసభలు


మున్సిపాలిటీ పదోవార్డులో గ్రామసభను నిర్వహిస్తున్న వార్డు కౌన్సిలర్, వైస్ చైర్‌పర్సన్ లిక్కి సూర్యకళ

**భూత్పూర్, ఏప్రిల్ 2, ప్రభాతవార్త:** భూత్పూర్ మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలు,మున్సిపల్ వార్డులలో సర్పంచలు, కౌన్సిలర్లు గురువారం ఉదయం 10గంటలకు భూత్పూర్‌లోని వార్డు, గ్రామసభలు నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్న 'ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక'లో భాగంగా గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు మండల అధికారులు చెబుతున్నారు. గ్రామ అభివృద్ధి ప్రణాళికలపై చర్చలు జరపడం,ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు,అర్హులైన లబ్ధిదారుల గుర్తింపు,స్థానిక సమస్యల పరిష్కారం కోసం ప్రజల నుంచి నేరుగా సలహాలు, సూచనలు స్వీకరించడం వంటి ప్రధాన అంశాలపై గ్రామ సభ ప్రత్యేక దృష్టి సారించారు. గ్రామ సభలలో వార్డుల కౌన్సిలర్లు, సర్పంచులతో పాటు వార్డు సభ్యులు,పంచాయతీ కార్యదర్శులతో పాటు అన్ని శాఖల మండల స్థాయి అధికారులు,గ్రామ ప్రజలు, యువత,మహిళలు,రైతులు పాల్గొని తమ సమస్యల్ని సభ దృష్టికి తీసుకువచ్చారు. మున్సిపాలిటీ ఒకటో వార్డులో కౌన్సిలర్ ముడావత్ మాధురి,రెండోవార్డులో కౌన్సిలర్ నిమ్మల అన్నపూర్ణ, మూడోవార్డులో కౌన్సిలర్ పాల్త్యావత్ లాల్య,నాల్గోవార్డులో కౌన్సిలర్ గడ్డం ప్రేమ్‌కుమార్,ఐదోవార్డులో కౌన్సిలర్ కెంద్యాల పద్మ,ఆరోవార్డులో కౌన్సిలర్ కెంద్యాల శ్రీనివాసులు,ఏడోవార్డులో కౌన్సిలర్ లత సూరన్నగారి,ఎనిమిదోవార్డులో కౌన్సిలర్/చైర్మన్ ముడావత్ బాలకోటి,తొమ్మిదోవార్డులో కౌన్సిలర్ చంద్రకళ, పదోవార్డులో కౌన్సిలర్/వైస్ చైర్‌పర్సన్ లిక్కి సూర్యకళ వార్డు సభలు నిర్వహించగా,మండలంలోని గ్రామ పంచాయతీలలో కూడా ప్రభుత్వాదేశానుసారం గ్రామ సభలు నిర్వహించారు. పోతుల మడుగు గ్రామపంచాయతీలో సర్పంచి ఆనంద్‌రెడ్డి అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు. అన్నాసాగర్ జీపీలో సర్పంచి ఆలశ్రీకాంత్‌రెడ్డి గ్రామసభ నిర్వహించి గ్రామ సమస్యల్ని అడిగి తెల్సుకున్నారు. ఇదేవిధంగా రావులపల్లిలో సర్పంచి తొండ శ్రీశైలం, తాటికొండలో సర్పంచి కల్పన అధ్యక్షతన గ్రామసభ జరిగింది. శేర్పల్లి(హెచ్)లో సర్పంచి చంద్రకళ అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు. హస్నాపూర్‌లో సర్పంచి తాళ్ళగడ్డ సంజీవరెడ్డి గ్రామసభనిర్వహించారు. తాటిపర్తిలో సర్పంచి హబీబాఫసియొద్దిన్ అధ్యక్షతన గ్రామసభ జరిగింది. కొత్తూర్‌లో సర్పంచి గొడుగు గంగమ్మ అధ్యక్షతన నిర్వహించిన గ్రామసభలో సభ్యులు,గ్రామ ప్రజలు సమస్యల్ని సభ దృష్టికి తీసుకువచ్చారు. పెద్దతండాలో సర్పంచి సుశీలరెడ్యానాయక్ గ్రామసభను నిర్వహించి తండా వాసుల సమస్యల్ని అడిగి తెల్సుకున్నారు. భట్టుపల్లి గ్రామ పంచాయతీలో సర్పంచి లక్ష్మమ్మ గ్రామ సభ నిర్వహించారు. భట్టుపల్లి ఏవీఆర్‌కాలనీ తండాలో సర్పంచి తారునాయక్, ఉపసర్పంచి సభావత్ జైపాల్ ఇతర సభ్యులు గ్రామసభ నిర్వహించారు. వెల్కిచర్లలో సర్పంచి రమేష్,ఉప సర్పంచి గోసుల రమేష్‌ల ఆధ్వర్యంలో గ్రామసభ జరిగింది. మద్దిగట్లలో సర్పంచి సురేష్ అధ్యక్షతన గ్రామ సభ నిర్వహించారు. పాతమొల్గరలో సర్పంచి కృష్ణయ్య అధ్యక్షతన గ్రామసభ జరిగింది. మున్సిపల్ పరిధిలోని వార్డులలో కౌన్సిలర్లు,గ్రామపంచాయతీలలో సర్పంచులు నిర్వహించిన గ్రామసభలకు సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు,యువత,మహిళా సంఘాల సభ్యులు పాల్గొని తమ సమస్యల్ని సభలలో విన్నవించారు.

## 6వ వార్డు ఉప ఎన్నిక షెడ్యూల్ విడుదల

**ఏప్రిల్ 18న రీపోలింగ్, 20న ఓట్ల లెక్కింపు**

**మక్తల్ టౌన్, ఏప్రిల్ 2 ప్రభాతవార్త :** మక్తల్ మున్సిపాలిటీలోని వాయిదా పడ్డ మున్సిపల్ కార్పొరేషన్ రెండవ సాధన ఎన్నికల నిర్వహణకు సంబంధించి రాష్ట్ర ఎన్నికల సంఘం అధికారిక ప్రకటన విడుదల చేశారు. మక్తల్ మున్సిపాలిటీ 6వ వార్డు కుచెందిన జాతీయ పార్టీఅభ్యర్థి ఎరుకలి మహాదేవప్ప మరణించగా తెలంగాణ మున్సిపాలిటీలు, మున్సిపల్ కార్పొరేషన్ల ఎన్నికల నియమాల ప్రకారం నామినేషన్ దాఖలు చివరి తేదీ ఏప్రిల్ 6 సాయంత్రం 5గంటల వరకు ఉంటుందని పోలింగ్ 18న నిర్వహించనున్నారనీ ఉదయం ఏడు గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్ ఉంటుందని అధికారికంగా మున్సిపల్ కమిషనర్ మక్తల్ పురపాలక సంఘం తెలియజేశారు. ఓట్ల లెక్కింపు ఏప్రిల్ 20 న ప్రకటించ చనున్నారనీ మక్తల్ మున్సిపల్ కమిషనర్ ఓ అధికారిక ప్రకటన విడుదల చేశారు.

## 94వ రోజు కొనసాగుతున్న దీక్ష

**రేవల్లి, ఏప్రిల్2 ప్రభాతవార్త:** రేవల్లి మండలం గొల్లపల్లి గ్రామంలో రిజర్వాయర్ నిర్మించవద్దని గత 94రోజులు దీక్ష చేస్తున్న ఎలాంటి స్పందన లేకుండా ఉండడం చాలా బాధాకరమని అఖిలపక్ష నాయకులు అన్నారు. గురువారంతో 94 రోజుకు దీక్ష నిర్వహించామని అటుగా వచ్చిన ఎమ్మెల్యే కనీసం రైతుల దగ్గర మాట్లాడకుండా వెళ్ళిపోయారని అఖిలపక్ష నాయకులు అన్నారు. ప్రభుత్వం స్పందించే వరకు ఇంకా ఎన్ని రోజులైనా దీక్ష విరమించేది లేదని అఖిలపక్ష నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష నాయకులు సునీల్ కుమార్, మహమ్మద్ పాషా, దొడ్ల రాములు, రైతులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీఆంజనేయ స్వామి జాతరలో ఎడ్లబండ్ల పోటీలు

**మద్దూరు, ఏప్రిల్2 ప్రభాతవార్త:** హనుమాన్ జయంతి సందర్భంగా నారాయణపేట జిల్లా మద్దూరు మండలం పేదిరిపాడ్ గ్రామ శివారులోని శ్రీ ఆంజనేయ స్వామి జాతరలో భాగంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఎడ్లబండి పోటీలు ఘనంగా నిర్వహించారు. ఈ పోటీల్లో వివిధ గ్రామాలకు చెందిన సుమారు 15 ఎడ్లబండ్లు పాల్గొని ప్రేక్షకులను అలరించాయి. పోటీల్లో అజిలాపూర్ గ్రామానికి చెందిన చంద్రయ్య గౌడ్ మొదటి బహుమతిగా రూ.15,000 గెలుచుకోగా, వద్వాట్ గ్రామానికి చెందిన రంగప్ప రెండవ బహుమతిగా రూ.10,000 సాధించాడు. అమరచింత గ్రామానికి చెందిన వెంకటన్న మూడవ బహుమతిగా రూ.5000 అందుకున్నాడు. విజేతలకు పెదిరిపాడ్ గ్రామ సర్పంచ్ అనసూయ భర్త తార సింగ్‌నాయక్,ఉప సర్పంచ్ పిల్లి నరసింహులు, మహ్మద్ అలీ బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని పోటీలను ఆసక్తిగా వీక్షించారు.

## కోట ఆంజనేయస్వామికి ప్రత్యేక పూజలు

**నారాయణపేట, ఏప్రిల్2 ప్రభాతవార్త:** హనుమాన్ జయంతి సందర్భంగా నారాయణపేటలోని శ్రీ లోకాయపల్లి లక్ష్మమ్మ సన్నిదిలో గల కోట ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి పంచామృత అభిషేకం, కుంకుమార్చన, ఆకుల పూజ, మహా మంగళ హారతి, ప్రత్యేక అలంకరణ కార్యక్రమాలు భక్తి శ్రద్ధలతో చేపట్టారు. ఈ కార్యక్రమంలో లోకాయపల్లి లక్ష్మమ్మ మాతను, కోట ఆంజనేయస్వామిని గత 40సంవత్సరాలుగా దర్శించుకుంటున్న భక్తురాలు గాల సిద్ధమ్మ, ఆమె తమ్ముడు గాల శరణప్ప పాల్గొన్నారు. వారు స్వామివారిని దర్శించుకుని ఆలయంలో శిఖర నిర్మాణ పనుల నిమిత్తం రూ.1,00,000 విరాళంగా అందజేశారు. వీరిరువురు లక్ష్మమ్మ మాతకు, ఆంజనేయస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి, ఆలయ కమిటీ సభ్యులకు విరాళాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా గాల సిద్ధమ్మ, గాల శరణప్ప వారి కుటుంబ సభ్యులకు లోకాయపల్లి లక్ష్మమ్మ మాత, కోట ఆంజనేయస్వామి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని, ఆయురారోగ్యాలు కలగాలని ఆలయ కమిటీ సభ్యులు ఆకాంక్షించారు.

## మూల్యాంకన కేంద్రం సందర్శన

**మహబూబ్‌నగర్, ఏప్రిల్ 2, ప్రభాతవార్త:** మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్న పదవ తరగతి మూల్యాంకన కేంద్రం మహబూబ్‌నగర్ గ్రామర్ స్కూల్‌ను సందర్శించిన అడిషనల్ డెరైక్టర్, జిల్లా పరిశీలకురాలు విజయలక్ష్మి బాయి సందర్శించారు. కేంద్రంలో ఏర్పాట్ల పై జిల్లా విద్యాశాఖ అధికారి ప్రవీణ్ కుమార్‌ను అడిగి వివరాలు తెలుసుకున్నారు. ఈ సమావేశంలో పరీక్షల నిర్వహణఅధికారి కమలాకర్, సీఎంవో సుధాకర్ రెడ్డి పాల్గొన్నారు.

## ప్రజా పాలన ప్రగతి ప్రణాళికతో అభివృద్ధి

**అడ్డాకుల, ఏప్రిల్ 2 ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలనను ప్రజలకు మరింత చేరువ చేయడంతో పాటు క్షేత్ర స్థాయిలో అభవృద్ధి ప్రణాళికలు రూపొందించదానికి ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా గురువారం నాడు అడ్డాకుల మండల కేంద్రంలో రైతు వేదికలో గ్రామ పంచాయితీ కార్యదర్శి,సర్పంచ్ దశరథ్‌రెడ్డి అధ్యక్షతన ముఖ్య అతిథిగా ఎంపీడీఓ అన్ని శాఖల మండల స్థాయి అధికారులు సమక్షంలో గ్రామ సభను నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామ స్థాయి అభివృద్ధి ప్రాధాన్యత గుర్తించి,ప్రజల భాగ్వామ్యాన్ని పెంచడం ద్వారా ప్రభుత్వ పథకాల అమలు పై చర్చించడం గ్రామ సభ యొక్క ప్రధాన ఉద్దేశం అని సర్పంచ్ బొక్కల పల్లి దశరథ్ రెడ్డి అన్నారు. గ్రామంలో తాగు నీటిశాశ్వత పరిష్కారం కోసం, అందరూ ఆరోగ్య పరీక్షలు చేసుకుని, గ్రామాల అభివృద్ధికి తోడ్పడాలి,ప్రజా ప్రభుత్వంలో ప్రతిష్టాత్మకంగా ఉన్న పథకాలు ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా ముఖ్య మంత్రి అల్పాహార పథకాలు, ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా,ఇందిరమహిళా శక్తి, ద్వారా స్వయం సహాయక సంఘాలకు వడ్డీ లేని రుణాలు తదితర అంశాలు చర్చించారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డ్ సభ్యులు జిల్లా ప్రధాన కార్యదర్శి గంగుల విజయ మోహన్ రెడ్డి మైనార్టీ సెల్ అధ్యక్షులు షఫీ వేగనాద్ శేఖర్‌రెడ్డి స్వయం సహాయక సంఘాల సభ్యులు రైతులు మహిళలు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలు కీలకం

మొదటి పేజీ తరువాయి భాగం..

మహబూబ్‌నగర్ ఎస్పీ జానకి ధరావత్ సూచించారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణలో భాగంగా మహబూబ్‌నగర్ జిల్లా హన్వాడ మండల కేంద్రంలోని గురువారం గ్రామసభను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ డి.జానకి హాజరై గ్రామ ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ గ్రామాభివృద్ధి, ప్రజా భద్రత, నేర నియంత్రణ రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు. అదేవిధంగా అరైవ్ అలైవ్" కార్యక్రమం భాగంగా రోడ్డుభద్రతపై ప్రత్యేకంగా అవగాహన కల్పిస్తూ, వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించడం, సీట్ బెల్ట్ వినియోగించడం, ట్రిపుల్ రైడింగ్, ఓవర్ స్పీడ్, రేస్ డ్రైవింగ్, ఓవర్ లోడ్, రాంగ్ డ్రైవింగ్ వంటి ప్రమాదకర చర్యలను నివారించాలని సూచించారు. మద్యం సేవించి వాహనం నడపడం (డ్రంక్ అండ్ డ్రైవ్) ప్రమాదకరమనిహెచ్చరిస్తూ, డిఫెన్సివ్ డ్రైవింగ్ పాటించడం ద్వారా ప్రమాదాలను తగ్గించవచ్చని తెలిపారు. గ్రామాల్లో శాంతి భద్రతలను కాపాడటంలో ప్రజల సహకారం అత్యంత ముఖ్యమని, అనుమానాస్పద వ్యక్తులు లేదా కార్యకలాపాలపై వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. యువత మాదకద్రవ్యాలు, మద్యపానం వంటి చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో పీడీ నరసింహ, స్థానిక తహసిల్దార్ కిష్టయ్య నాయక్, హన్వాడ సబ్ ఇన్స్పెక్టర్ వెంకటేష్, డిప్యూటీ తహసిల్దార్ వెంకటేశ్వర్లు, హన్వాడ గ్రామ సర్పంచ్ సుధాకర్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మహేందర్, గ్రామ కార్యదర్శి, పాలక వర్గ సభ్యులు పెద్ద ఎత్తున గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## తక్షణమే స్పందించి.. సాయం అందించి..

**క్షతగాత్రుడిని సొంత వాహనంలో దవాఖానకు తరలించిన మేయర్ గుమ్మల మమత**




క్షతగాత్రుడిని ఆసుపత్రికి తరలిస్తున్న మేయర్ గుమ్మల మమత

**మహబూబ్‌నగర్, ఏప్రిల్ 2, ప్రభాత వార్త:** మేయర్ గుమ్మల మమత శ్రీనివాస్ 10వ వార్డులో వార్డు సభ ముగించుకుని వస్తుండగా భూత్పూర్ కు చెందిన నవీన్ (19) ఎంబీఎస్ కళాశాల సమీపంలో రోడ్డు ప్రమాదానికి గురికావడంతో తక్షణమే స్పందించారు. అంబులెన్స్ రావడం ఆలస్యం కావడంతో ఏ మాత్రం ఆలోచించకుండా వెంటనే తన సొంత వాహనంలోనే యువకుడిని ఆసుపత్రికి తరలించారు. వైద్యులతో మాట్లాడి దగ్గరుండి చికిత్స చేయించ డమే కాకుండా, నవీన్ తల్లిదండ్రులకు సమాచారం అందించి వారికి ధైర్యం చెప్పారు.

## అక్షర భవిష్యత్తుకు అండగా నిలిచిన ఉపాధ్యాయుడు బాలకృష్ణ

◆ దివ్యాంగ విద్యార్థిని దత్తత తీసుకున్న గురువు



విద్యార్థిని అక్షరను దత్తత తీసుకుని చదువుకునేందుకు బుక్కులు, బ్యాగు అందజేస్తున్న ఉపాధ్యాయుడు బాలకృష్ణ

**దామరగిద్ద, ఏప్రిల్ 2 ప్రభాతవార్త:** దామరగిద్ద మండలం అన్నాసాగర్ గ్రామానికి చెందిన దివ్యాంగ విద్యార్థిని అక్షర పరిస్థితిని గమనించి చలించిన ఉపాధ్యాయుడు బాలకృష్ణ (బి.కే.ఎస్) ఆమె విద్యా బాధ్యతలను స్వీకరిస్తూ దత్తత తీసుకున్నారు. పత్రికల ద్వారా అక్షర ఎదుర్కొంటున్న ఇబ్బందుల గురించి తెలుసుకున్న ఆయన వెంటనే స్పందించి సహాయం చేయాలని నిర్ణయించుకున్నారు. గురువారం అన్నాసాగర్ గ్రామాన్ని తన కుటుంబ సభ్యులతో కలిసి సందర్శించిన బాలకృష్ణ, అక్షర తల్లిదండ్రులు వెంకటమ్మ, హనుమంతును కలిసి ఆమె భవిష్యత్తుపై భరోసా కల్పించారు. ఈ సందర్భంగా ఆయన స్వయంగా అక్షర కాళ్లకు చెప్పులు తొడిగించి, స్కూల్ బ్యాగ్, పాఠ్యపుస్తకాలు, పెన్నులు అందజేశారు. అక్షర భవిష్యత్తులో ఎంతవరకు చదువుకోవాలని కోరుకుంటే, ఆ స్థాయి వరకు అవసరమైన పూర్తి విద్యా ఖర్చులను తానే భరిస్తానని బాలకృష్ణ ప్రకటించారు. బాలకృష్ణ చేసిన ఈ మహోన్నత సేవకు గుర్తింపుగా గ్రామ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఉషనప్ప, ఉపాధ్యాయుడు ఆలీ ఆయనను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మెన్స్ రైట్స్ అసోసియేషన్ ఫౌండర్ మోహన్ రాజ్, పంచాయతీ కార్యదర్శి బాలరాజ్ గౌడ్, వార్డు సభ్యులు వడ్ల పరబ్రహ్మం, భీములు తదితరులు పాల్గొన్నారు. ఒక విద్యార్థిని భవిష్యత్తు కోసం ఉపాధ్యాయుడు తీసుకున్న ఈ నిర్ణయం పట్ల అన్నాసాగర్ గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తూ, ఆయనను ఆదర్శప్రాయ వ్యక్తిగా కొనియాడారు.

## 9న పియూలో రాష్ట్రస్థాయి సెమినార్

**మహబూబ్‌నగర్, ఏప్రిల్2, ప్రభాతవార్త :** పాలమూరు యూనివర్సిటీలోని సెంట్రల్ లైబ్రరీలో ఈ నెల 9న ఎన్ఎస్ఎస్ సెల్ ఆధ్వర్యంలో మేరా యువ భారత్‌వికసిత్ భారత్ 2047"అంశాలపై రాష్ట్రస్థాయి సెమినార్ నిర్వహించనున్నట్లు ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డా. కె. ప్రవీణ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉపకులపతి ఆచార్య జి.ఎన్. శ్రీనివాస్, విశిష్ట అతిథులుగా ఎంపీ డికె అరుణ, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి, అతిథిగా రిజిస్ట్రార్ ప్రొ॥ రమేష్ బాబు హాజరవుతారని పేర్కొన్నారు. ఈ మేరకు ఉపకులపతి ఆచార్య జి.ఎన్. శ్రీనివాస్ పియూ అధికారులతో కలిసి పరిపాలన భవనంలో సెమినార్ బ్రోచర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఉపకులపతి మాట్లాడుతూ దేశ అభివృద్ధిలో యువత పాత్ర అత్యంత కీలకం. వికసిత్ భారత్ 2047 లక్ష్య సాధనలో విద్యార్థులు తమ ఆలోచనలను, సృజనాత్మకతను సమాజానికి ఉపయోగపడే విధంగా మలచుకోవాలి. ఎన్ఎస్ఎస్ వాలంటీర్లుసామాజిక బాధ్యతతో ముందుకు వచ్చి ప్రజల్లో అవగాహన పెంపొందించడంలో కీలక పాత్ర పోషించాలి" అని అన్నారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ పి. రమేష్‌బాబు, యూనివర్సిటీ పీజీ కాలేజ్ ప్రిన్సిపల్ డా. డి. మధుసూదన్ రెడ్డి, ఫార్మసీ కాలేజ్ ప్రిన్సిపల్ డా.సిహెచ్ రవికాంత్, ప్రోగ్రామ్ అధికారులు డా.ఎస్. రవికుమార్, డా. ఎస్ఎన్. అర్జున్ కుమార్, డా. ఏం. గాలెన్న, డా. ఏం.జ్ఞానేశ్వర్, డా.ఏ.ఈశ్వర్ కుమార్, డా.జి.చిన్నాదేవి, డా.బి. వెంకట రాఘవేందర్, డా. రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## పరీక్ష కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

**చిన్న చింతకుంట, ఏప్రిల్ 2 ప్రభాతవార్త :** మండలంలోని వడ్డేమాన్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన ఎస్ఎస్‌సి పరీక్ష కేంద్రాన్ని గురువారం కలెక్టర్ కుష్బూ గుప్త తనిఖీ చేశారు. ఎస్ఎస్‌సి పబ్లిక్ పరీక్షల నిర్వహణ సమయంలో అప్రమత్తంగా ఉండాలి ఆమె అధికారులకు సూచించారు. కలెక్టర్ మండల విద్యాశాఖ అధికారితో మాట్లా డుతూ, ఎంత మంది విద్యార్థులు పరీక్షకు హాజరైయ్యారు, వారు ఏఏ గ్రామాల నుండి వస్తున్నారనే వివరాలను అడిగి తెలుసుకున్నారు. దీనికి యంఈఓ స్పందిస్తూ ఈ రోజు పరీక్షకు మొత్తం 253 మంది విద్యార్థులు హాజరయ్యారన్నారు. బండ్రవల్లి, లాల్కోట, ముచ్చింతల, అప్పంపల్లి మరియు వడ్డేమాన్ తదితర చుట్టూ ప్రక్కల గ్రామాల నుండి విద్యార్థులు ఈ పరీక్ష కేంద్రానికి వచ్చి ఎస్ఎస్‌సి పరీక్షలు రాస్తున్నారని కలెక్టర్‌కు తెలిపారు. 5 నుండి 9తరగతి వరకు విద్యార్థులకు మధ్యాహ్నం ఒంటిగంట నుండి సాయ ంత్రం 5 గంటల వరకు పాఠశాలలో తరగతులు నిర్వహిస్తున్నట్లు యంఈఓ తెలిపారు. పాఠశాలలో అక్షయ పాత్రద్వారా అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. కలెక్టర్‌తో పాటు యం.ఈ.ఓ మురళి కృష్ణ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

### ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం కావాలి : ఎమ్మెల్యే జీఎంఆర్

**భూత్పూర్, ఏప్రిల్ 2, ప్రభాతవార్త:** ప్రైవేట్ పాఠశాలల కంటే ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన విద్య అందుతోందని, ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషిచేయాలని దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూధన్‌రెడ్డి స్పష్టం చేశారు. గురువారం భూత్పూర్ మున్సిపాలిటీలోని అమిస్తాపూర్‌లో ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాల వార్షికోత్సవానికి ఎమ్మెల్యే జీఎంఆర్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ ప్రభుత్వం విద్యపట్ల ప్రత్యేక దృష్టిని సారించిందని, వచ్చే విద్యా సంవత్సరం నుంచి విద్యలో సమూలమైన మార్పులు తీసుకువస్తోందని తెలిపారు. ఇంటిగ్రేటెడ్ పాఠశాలల్ని ప్రారంభించి శిశు నుంచి టెన్త్ వరకు ఒకే చోట విద్యనందించేందుకు కృషి చేస్తున్నదని పేర్కొన్నారు. మున్సిపల్ చైర్మన్ ముడావత్ బాలకోటి, ఐదోవార్డు కౌన్సిలర్ కెండ్యాలపద్మ, ఆరోవార్డు కౌన్సిలర్‌కెండ్యాల శ్రీనివాసులుతో పాటునాయకులు కోరె పవన్, కెండ్యాల మశ్చందర్, ఆగిరి రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## జానపద కళాకారుడికి ఘన సన్మానం

**మద్దూరు, ఏప్రిల్ 2 ప్రభాతవార్త:** మద్దూరు మున్సిపాలిటీ రేణివట్లకి చెందిన జానపద కళాకారుడు కాడం అంజిలప్పను చెన్నకేశవ వీధి నాటక బృందం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం నిర్వహించారు. ఇటీవల ఉగాది సందర్భంగా నిర్వహించిన జాతీయ పురస్కారాలలో జానపద కళారంగంలో విశిష్ట ప్రతిభ కనబరిచినందుకు ఆయనకు నటరాజ జాతీయ గౌరవ పురస్కారం" అందిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా వెలుగు తెలుగు వెలుగు సాహితి వేదిక, సంస్కృతి-సాంప్రదాయ బృందం ప్రతినిధులు కరీంనగర్‌లో ఆయనను సత్కరించారు. ఈ సందర్భంగా పంతులు మోహన్ గౌడ్ మాట్లాడుతూ అంజిలప్ప జానపద కళారంగంలో సాధించిన విజయాలు యువ కళాకారులకు ఆదర్శమని కొనియాడారు. భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సాకలి సిద్దప్ప (మాజీ ఎంపిటిసి), ఆశప్ప(మాజీ ఉపసర్పంచ్), వెంకటప్ప, గాడి అంజిలప్ప, పేరపల్లి చిన్న రాములు, దాసరి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి కుటుంబానికి రూ.5 లక్షల బీమా

◆ ఇందిరమ్మ ఇంటితో సొంతింటి కల సాకారం

◆ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి



మాట్లాడుతున్న ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి

**హన్వాడ, ఏప్రిల్ 2, ప్రభాతవార్త:** దేశంలో ఎక్కడా లేని విధంగా రేషన్ కార్డు కలిగిన ప్రతి కుటుంబానికి జూన్2 నుండి రాష్ట్ర వ్యాప్తంగా రూ.5 లక్షల బీమా పథకాన్ని అమలు చేస్తున్నామని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డితెలిపారు. జవాబుదారీతనం తోటి పరిపాలన కొనసాగిస్తామన్నారు. 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మహబూబ్ నగర్ నియోజకవర్గంలోని హన్వాడ మండల కేంద్రంలో నిర్వహించిన గ్రామ సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు, మౌలిక వసతుల మెరుగుదల కోసం అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమం ద్వారా పలు దశల్లో కార్యక్రమాలను నిర్వహించి నేరుగా ప్రజల సమస్యలను తెలుసుకుని, ప్రతి సమస్యను గుర్తించి త్వరితగతిన పరిష్కరించనున్నట్లు తెలిపారు. గత పది సంవత్సరాలుగా ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదని, ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు అందజేశామని తెలిపారు. ప్రజా ప్రభుత్వం పేదవారి సొంతింటి కలను నెరవేర్చేందుకు ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద ఐదు లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందిస్తున్నామని చెప్పారు. గత ఏడాది కేవలం హన్వాడ గ్రామంలో 120 మందికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయగా, ఇప్పటికే 90 ఇళ్లు పూర్తయ్యాయని ఆయన చెప్పారు. పేద ప్రజల కోసం హన్వాడ మండల కేంద్రంలోని బాలాజీ కొండపై నూతన ఫంక్షన్ హాల్ నిర్మాణం చేపట్టినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, హన్వాడ గ్రామ సర్పంచ్ ఇస్నాతి సుధాకర్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వి.మహేందర్, ఉప సర్పంచ్ అంజిలమ్మ రాములు యాదవ్ కార్యనిర్వాహక అధ్యక్షుడు చెన్నయ్య, నాయకులు కృష్ణయ్య గౌడ్, దాసరి వెంకటయ్య, బొక్కి రాములు, బైగని వెంకటేష్, గ్రామ కమిటీ అధ్యక్షుడు శ్రీను, కావలి శ్రీను, డిఆర్డిఏ పిడి నర్సింహులు, తహసిల్దార్ కిష్ట్యానాయక్, ఎంపిడిఓ యశోద, గ్రామస్థులు పాల్గొన్నారు.

## మహిళా సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట

◆ నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ల రాజేష్‌రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కూచుకుళ్ళ రాజేష్‌రెడ్డి

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఏప్రిల్ 2 ప్రభాతవార్త:** మహిళా సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ల రాజేష్‌రెడ్డి పేర్కొన్నారు. మహాలక్ష్మి పథకం ద్వారా తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థలో 290కోట్ల మంది మహిళలు ఉచితంగా ప్రయాణం చేసి 10 వేల కోట్ల రూపాయలు ఆదా చేసుకున్న సందర్భంగా ఆర్టీసీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ల రాజేష్ రెడ్డి హాజరై మాట్లాడారు. రాష్ట్రంలో ఎక్కడికి పోవాలనుకున్నా మహిళలకు ఉచితబస్సు ప్రయాణం ప్రజా ప్రభుత్వం కల్పించిందన్నారు. తెలంగాణ ఉద్యమంలో ఆర్టీసీ కీలక పాత్ర పోషించిందని తెలిపారు. ఉచిత ప్రయాణం చేసిన మహిళల డబ్బు ప్రభుత్వమే చెల్లించి ఆర్టీసీకి జీవం పోసిందని స్పష్టం చేశారు. నాగర్ కర్నూల్ జిల్లాలో ఇప్పటివరకు 8.98కోట్లు ప్రభుత్వం ఆర్టీసీకి చెల్లించిందని వెల్లడించారు. దీంతో నాగర్ కర్నూల్ జిల్లా మహిళలు రోజుకు 41.79 లక్షలు ఆదా చేసుకున్నట్లు పేర్కొన్నారు. ప్రభుత్వం డబ్బు చెల్లించడం ద్వారా ఆర్టీసీని బతికించు కోగలిగామన్నారు. ప్రతిపక్షాలు ఉచిత బస్సు పై అవహేళనగా మాట్లాడుతున్నాయని ఇది సరైన పద్దతి కాదన్నారు. ఉచిత బస్సు ప్రయాణం వల్ల మహిళలుచాలా డబ్బుఆదా చేసుకున్నారన్నారు. నిజంగడపదాటక ముందే అబద్దం ఊరు తిరిగి వస్తుందని ప్రతిపక్షాలనుద్యేశించి ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ చైర్మన్ తీగల సునేంద్ర, ఆర్టీఏ మెంబెర్ గోపాల్‌రెడ్డి, డీటీఓ, డిపో మేనేజర్, స్థానిక కౌన్సిలర్స్ పాల్గొన్నారు.

## పేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

◆ దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్‌రెడ్డి



గ్రామ సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే జిఎంఆర్

**చిన్నచింతకుంట, ఏప్రిల్ 2 ప్రభాతవార్త:** రాష్ట్రంలోని పేదల సంక్షేమం కోసం ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధు సూదన్ రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని ఉంద్యాల గ్రామంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే తో పాటు జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా పాల్గొని ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాల 3 నెలలు పూర్తి అయిందని, గత ప్రభుత్వం రాష్ట్రాన్ని ఆర్థికంగా అధోగతి పట్టించి అప్పుల కుప్పగా మార్చిందని అన్నారు. రాష్ట్ర ముఖ్య మంత్రి జరిగిన విధ్వంసాన్ని చక్క పెడుతూ ఇచ్చినహామీలు నెరవేర్చుతూముందుకు వెళుతున్నట్లు తెలిపారు. ఆర్‌టిసి బస్సులలో ఉచిత ప్రయాణం కల్పించి 10వేల కోట్లు ప్రభుత్వం ఆర్.టి.సి కి చెల్లించిందని తెలిపారు. నియోజకవర్గానికి 3500 ఇండ్లు మంజూరు చేసినట్లు, 2500 ఇండ్లు వివిధ దశల్లో నిర్మాణంలో ఉన్నట్లు ఆయన తెలిపారు. గత రెండు నెలలుగా గృహ ప్రవేశాలు జరుగుతున్నట్లు వెల్లడించారు. ఉంద్యాల గ్రామంలో గత ప్రభుత్వం ఒక్క డబుల్ బెడ్ రూం కట్టించ పాపాన పోలేదని, గ్రామంలో కాంగ్రెస్ ప్రభుత్వం 33 ఇండ్లు మంజూరు చేసిందని, 17 ఇండ్లు నిర్మాణంలో ఉన్నాయని, రెండు ముగ్గుపోసుకున్నారని అన్నారు. ఏప్రిల్‌లో రెండవ విడత ఇండ్లు మంజూరు చేయనున్నట్లు వెల్లడించారు. గ్రామంలో 1421 కొత్త రేషన్ కార్డులు మంజూరు చేశామని, కార్డ్ దారులకు ఆరోగ్య శ్రీ, ఆహార భద్రత కల్పిస్తున్నట్లు తెలిపారు. ప్రతిపేద కుటుంబానికి భద్రత ఇవ్వాలని లక్ష్యంతో జూన్ 2వ తేదీన ఇందిరమ్మ కుటుంబ బీమా జీవిత పథకాన్ని ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులకు పౌష్టికాహారం అందించేలా జూన్ రెండవ తేదీ నుండి ప్రభుత్వ పాఠశాలల్లో బ్రేక్ ఫాస్ట్ పథకాన్ని ప్రారంభిస్తున్నామన్నారు. ఇంటర్మీడియట్ విద్యార్థులకు కూడా మధ్యాహ్న భోజన పథకాన్ని విస్తరించామని తెలిపారు. సి.సి.కుంట మండలంలో ఉన్న ఆరుపడకల ఆసుపత్రిని 30 పడకల ఆసుపత్రిగా త్వరలో నిర్మాణం చేయనున్నట్లు, డయాలసిస్ సేవలు కూడా అందుబాటులో తేనున్నట్లు తెలిపారు. ఉంద్యాల గ్రామంలో ప్రభుత్వ పాఠశాల శిథిలావస్థలో ఉన్న దుస్థితిని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి 33 లక్షల మంజూరు చేయించి నూతన పాఠశాల భవన నిర్మాణ పనులు ప్రారంభించామాన్ని తెలిపారు. జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేదలకు, మహిళల సంక్షేమానికై ఎన్నో పథకాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఆర్.టి.సి. బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం, ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, రైతురుణ మాఫీ, గృహ జ్యోతి, ఇందిర మహిళా శక్తి తదితర పథకాలు పేదలు, మహిళల కుటుంబాలకు జీవన ప్రమాణాలు మెరుగుపరచి, ఆసరాగా నిలుస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో జడ్‌పిసిఈఓ వెంకటరెడ్డి, డిఆర్‌ఓ రాంరెడ్డి, జిల్లా పౌర సరఫరాల అధికారి గంప శ్రీనివాస్, సర్పంచ్ ఆంజనేయులు, దేవరకద్ర మార్కెట్ కమిటీ చైర్మన్ కథలప్ప, తహసిల్దార్ ఎల్లన్న, ఎంపీడీవో లక్ష్మీ నరసింహులు, వివిధ శాఖల అధికారులతోపాటు కాంగ్రెస్ పార్టీకి చెందిన పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వంతోనే గ్రామాల అభివృద్ధి

● వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి

**రేవల్లి ఏప్రిల్ 2 ప్రభాతవార్త:** నూతన తహసిల్దార్ కార్యాలయ భవనాల ఏర్పాటు కోసం కలెక్టర్ చొరవ అభినందనీయమని ఎమ్మెల్యే మేఘారెడ్డి అన్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ కార్యాలయాల ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం కొత్తగా ఏర్పడిన మండలాల్లో నూతన కార్యాలయ భవనాల ఏర్పాటుకు కృషి చేస్తోందని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘా రెడ్డి తెలిపారు. రేవల్లి మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన తహసీల్దార్ కార్యాలయ భవనాన్ని రిబ్బన్ కట్ చేసి కార్యాలయంలోకి అడుగుపెట్టి పూజా కార్యక్రమం నిర్వహించారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా చేపట్టిన 99రోజుల యాక్షన్ ప్లాన్‌లో ఈ భవనాన్ని ప్రారంభించడం జరిగిందన్నారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత కొత్తగా ఏర్పడిన మండలాల్లో ప్రభుత్వ కార్యా లయాల నిర్మాణానికి ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ఈ క్రమంలో జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవతో జిల్లాలోని పలు మండలాల్లో తహసీల్దార్ కార్యాలయాలు అద్దె భవనాల నుంచి సొంత భవనాలకుమారడం సంతోషకరమన్నారు. ఏదుల, రేవల్లి, మండల కేంద్రాల్లో తహసీల్దార్ కార్యాలయాల నిర్మాణం కోసం ఒక్కో భవనానికి రూ.32 లక్షలను కలెక్టర్ తన సొంత నిధుల నుంచి కేటాయించి వేగంగా పూర్తి చేయించడం అభినందనీయమని తెలిపారు. ఈ కొత్త భవనాల ద్వారా ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందుతాయని చెప్పారు. ఇప్పటికే రేవల్లి నుండి ఏదులకు మంచి రహదారి సౌకర్యాన్ని ఇటీవలే నూతనంగా నిర్మించామనిఅలాగే రేవల్లి మండలంలోని తాగునీటి సమస్య పరిష్కారానికి మిషన్ భగీరథ లైన్‌ద్వారా చర్యలు తీసుకుంటా మని హామీ ఇచ్చారు. చీర్కపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులకు వస్త్రాలుఅందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో సుబ్రహ్మణ్యం, తాసిల్దార్ సరస్వతి, కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి పర్వతాలు, గ్రామ సర్పంచ్, వార్డ్ మెంబర్లు, వివిధ గ్రామాల సర్పంచులు ఉప సర్పంచులు, మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## గ్రామాలలో గ్రామసభలు

**ఉప్పునుంతల, ఏప్రిల్2 ప్రభాతవార్త :** ప్రజా పాలన, ప్రగతి ప్రణాళిక 99 రోజుల ప్రణాళికలో భాగంగా గురువారం మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో ఏకకాలంలో గ్రామసభలు జరిగాయి. నిర్ణయించిన సమయానికి మండలంలో అన్ని గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహించారు. గ్రామ సభలకు ముందు రాష్ట్ర గీతాలాపన, సిఎం విడియో సందేశం చదివి వినిపించారు. అనంతరం ప్రభుత్వ పథకాలను క్షేత్రస్థాయిలో ప్రజలకి తీసుకెళ్లి అవగాహన కల్పించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశపెట్టిన 99 రోజుల ప్రజా పాలన, ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని ప్రవేశపెట్టి ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తుందన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, లబ్దిదారుల గుర్తింపు, గ్రామాల అభివృద్ధి కోసం తీసుకోవాల్సిన చర్యలపై గ్రామసభలో చర్చించారు. ఈ కార్యక్రమంలో టి పిసిసి ఉపాధ్యక్షుడు, నాగర్ కర్నూల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, అచ్చంపేట ఎమ్మెల్యే డా.చిక్కుడు వంశీకృష్ణ తో పాటు గ్రామ సర్పంచ్ చింతగాళ్ళ శ్రీనివాసులు, ఉప సర్పంచ్ అంతటి శైలజ వెంకటయ్యగౌడు, ఎంపిడిఓ రేవత్ రెడ్డి, వైద్య అధికారిణి డా. స్వప్న, పశు వైద్య అధికారి డా. ప్రవీణ్ కుమార్, హౌసింగ్ డిఇ హరి నాయక్, విద్యుత్ ఎఇ కొండల్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సీనియర్ న్యాయవాది కర్నే లక్ష్మీనారాయణ, మాజీ ఎంపీపీ తిప్పర్తి అరుణ నరసింహారెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు కట్ట అనంతరెడ్డి, రేషన్ డీలర్ల సంఘం అధ్యక్షుడు పాపి శెట్టి కుమారస్వామి, పంచాయతీ కార్యదర్శి వెంకటేష్, అన్ని శాఖల అధికారులు, అంగన్ వాడీ కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణ

## గున్ముక్ల గ్రామసభలో సమస్యలపై చర్చ

**ధన్వాడ, ఏప్రిల్ 2 ప్రభాతవార్త :** ధన్వాడ మండలంలోని గున్ముక్ల గ్రామంలో ఈరోజు గ్రామసభ సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశానికి గ్రామ సర్పంచ్ అనంతమ్మ ఉపసర్పంచ్ నరసింహులుతో పాటుగా వార్డు సభ్యులు, మండల సూపరింటెండెంట్, మండల రెవెన్యూ అధికారి గిర్ధవర్ తదితర విభాగాల అధికారులు హాజరయ్యారు. గ్రామ పెద్దలు, యువకులు, గ్రామ సంఘాల ప్రతినిధులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. సమావేశంలో గ్రామానికిసంబంధించిన పలు కీలక సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యంగా సర్వే నంబర్ 359 పరిధిలో ఉన్న పాఠశాలలో ఎదురవుతున్న సమస్యలు, సర్వేనంబర్ 360లో రహదారులు మరియు డ్రైనేజీ సమస్యలను వివరించారు. గ్రామ కంఠంలోని అంతర్గత రోడ్లపై జరిగిన ఆక్రమణలు, డ్రైనేజీ సమస్యలపై కూడా చర్చించి, తక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. అదే విధంగా గ్రామ నిబంధనల ప్రకారం ఇంటి నిర్మాణానికి తప్పనిసరిగా అనుమతి తీసుకోవాలని గ్రామసభలో స్పష్టంగా తెలియజేశారు. ఈ విషయాన్ని టాపీ మేస్త్రీల సంఘం గ్రామస్తులకు అవగాహన కల్పిస్తూ తీర్మానం చేశారు. సమావేశంలో పలు అభివృద్ధి అంశాలపై తీర్మానాలు ఆమోదించబడినట్లు తెలిపారు. గ్రామ అభివృద్ధికి గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు సమిష్టిగా సహకరించాలని సర్పంచ్ అనంతమ్మ, ఉపసర్పంచ్ నరసింహులు కోరారు.

## గ్రామాల అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలి

మొదటి పేజీ తరువాయి భాగం..

తెలియజేశారు. ఇటీవలే రైతు భరోసా పంటల పెట్టుబడి సాయాన్ని ఎకరా లోపు పొలంఉన్న రైతులకు ఇవ్వడం జరిగిందని, మిగతా రైతులకు కూడా దశలవారీగా రైతు భరోసా డబ్బులు వారి ఖాతాలలో జమ చేయడం జరుగుతుందన్నారు. గ్రామాల్లో ఉండే బాల్యవివాహాలు, ఇతర సామాజిక సమస్యలపై ప్రతి ఒక్క పౌరులు స్పందించి వాటి నిర్మూలనకు ప్రభుత్వ యంత్రాంగానికి సహకరించాలని కోరారు. గ్రామాల్లో ఏ సమస్య ఉన్న ప్రజలు తమ దృష్టికి తీసుకొస్తే పరిష్కరించేందుకు కృషి చేస్తామని ఈ సందర్భంగా కలెక్టర్ పేర్కొన్నారు. కార్యక్రమానికి ముందుగా తెలంగాణ రాష్ట్ర గీతంతో గ్రామ సభను ప్రారంభించారు. గ్రామ సర్పంచ్ పద్మమ్మ స్వాగత ఉపన్యాసం ఇచ్చారు. అనంతరం ముఖ్యమంత్రి సందేశాన్ని చదివి వినిపించారు ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి శ్రీకాంత్, మండల ప్రత్యేక అధికారి నూకరాజు, డిఎల్ పిఓ ప్రవీణ్ కుమార్‌రెడ్డి, తహసిల్దార్ హరికృష్ణ, ఇన్చార్జి ఎంపీడీవో చంద్రకళ, హౌసింగ్ డిఇ కాశీనాథ్, ఉప సర్పంచ్ రాముడు, పంచాయతీ కార్యదర్శి రామ నర్సింహులు, వివిధ శాఖల ఇతర అధికారులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## బిజెపిలో పలువురు చేరిక

**ఖిల్లాగణపురం ఏప్రిల్2, ప్రభాతవార్త:** ఖిల్లా గణపురం మండలం నుంచి పలువురు కాంగ్రెస్, టిఆర్ఎస్ పార్టీలకు చెందిన నాయకులు గురువారం రాష్ట్ర బిజెపి ఉపాధ్యక్షులు బండారి శాంత కుమార్ సమక్షంలో బిజెపి పార్టీలో చేరారు. షాపూర్ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ బాలాంజనేయులు గౌడ్, అప్పారెడ్డిపల్లి కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు పరమేశ్వర్ ఆధ్వర్యంలో దాదాపు 100 మంది కార్యకర్తలు బిజెపిలో చేరడం జరిగిందని బిజెపి వనపర్తి జిల్లా అధ్యక్షులు డి నారాయణ అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బుద్దన్న, పురుషోత్తం రెడ్డి, బిజెపి ప్రధాన కార్యదర్శులు శ్రీనివాస్ గౌడ్, పెద్దిరాజు, ఘన్పూర్ మండల అధ్యక్షులు బుచ్చిబాబు గౌడ్, రవినాయక్, దశరథ్, భద్రయ్య, సామల, రమేష్, బిస్త నరసింహులు, పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఈతకు వెళ్లి ప్రమాదవశాత్తు వ్యక్తి మృతి

**ఖిల్లాగణపురం ఏప్రిల్2, ప్రభాతవార్త:** బావిలో ఈతకు వెళ్లి ప్రమాదవశాత్తు వ్యక్తి మృతి చెందిన సంఘటన మల్కాపూర్ గ్రామంలో గురువారం చోటు చేసుకుంది. పోలీసులు గ్రామస్తుల కథనం ప్రకారం. మల్కాపూర్ గ్రామంలో ఉదయం గ్రామసభ జరిగిన అనంతరం మధ్యాహ్నం పిట్టల తిరుపతయ్య వయస్సు (44) ఈతకు వెళుతున్నానని చెప్పి నక్కల భావివద్దకు వెళ్లాడు. తిరిగి రాకపోవడంతో బావి వద్దకు గ్రామస్తులు వెళ్లి చూడగా మృతుడి బట్టలు బావి ఒడ్డుపై ఉండడం గమనించారు. వెంటనే ఫైర్ స్టేషన్కు సమాచారం అందించడంతో బావిలో వెతికి చూడగా అప్పటికే తిరుపతయ్య మృతి చెందినట్లు కుటుంబ సభ్యులుగ్రామస్తులు తెలిపారు. మృతుడి తమ్ముడు పిట్టల ఆంజనేయులు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై వెంకటేష్ తెలిపారు.

## ట్రాక్టర్‌ను ఢీకొట్టిన కారు

**శ్రీరంగాపూర్, ఏప్రిల్ 2 ప్రభాతవార్త :** రంగవరం గ్రామానికి చెందిన బోరెల్లి అరుణ్ కుమార్ గురువారం ఉదయం 6 గంటల సమయంలో కట్టెల లోడు కలిగిన ట్రాక్టర్‌తో పెబ్బేరు వైపు వెళుతుండగా షేర్ పల్లి బస్టాండ్ దగ్గర ఎదురుగా అతివేగంగా అజాగ్రత్తగా కారు వచ్చి ట్రాక్టరును ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ట్రాక్టర్ ముందు భాగం డ్యామేజ్ అయింది. ట్రాక్టర్ డ్రైవర్‌కు, కార్ డ్రైవర్‌కు ఎలాంటిగాయాలు కాలేదు. కానీ కారులో ఉన్న వ్యక్తికి గాయాలయ్యాయి. ట్రాక్టర్ డ్రైవర్ ఫిర్యాదు మేరకు కార్ డ్రైవర్‌పై కేసు నమోదు చేసినట్లు శ్రీరంగాపూర్ ఎస్సై హిమబిందు తెలిపారు.

## టీబీ వ్యాధిగ్రస్తులకు మందుల పంపిణీ

**వీపనగండ్ల ఏప్రిల్ 2 ప్రభాతవార్త:** వీపనగండ్ల మండల పరిధిలోని కల్వరాల గ్రామంలో టిబి ముక్తభారత్ అభియాన్ కార్యక్రమాన్ని మండల వైద్యాధికారి డాక్టర్ రాజశేఖర్ ఆధ్వర్యంలో గురువారం నాడు నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన 99 రోజుల ఆరోగ్య శిబిర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ రాజశేఖర్ మాట్లాడుతూ మండల కేంద్రాన్ని టీబీ రహిత మండలంగా మార్చాలని అన్నారు. గ్రామంలో ప్రజలకు చెస్ట్ ఎక్రే ద్వారా టీబీ పరీక్షలు నిర్వహించారు. టీబీ వ్యాధిగ్రస్తులను గుర్తించి మందులు పంపిణీ చేశారు. ప్రజలకు టీబీ నివారణ జాగ్రత్తలు వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బండారు రాముడు, ఉపసర్పంచ్ తడకల రంగమ్మ, పంచాయతీ కార్యదర్శి నాగరాజు, ఎం ఎల్ హెచ్ పి వైద్యులు కరుణశ్రీ, హెల్త్ ఎడ్యుకేటర్, ఏఎన్ఎం సునీత, ఆశ వర్కర్లు, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం

- 1వ వార్డు కౌన్సిలర్ సంగీత

**మద్దూరు, ఏప్రిల్ 2 ప్రభాతవార్త :** మద్దూరు మున్సిపాలిటీలో 99 రోజుల ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక" కార్యక్రమంలో భాగంగా 16 వార్డుల్లో వార్డు సభలు నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో 1వ వార్డు కౌన్సిలర్ సంగీత, మున్సిపల్ కమిషనర్ సి. శ్రీకాంత్‌తో పాటు అధికారులు కృష్ణ, కిరణ్, విద్యుత్ శాఖ అధికారులు రాఘవేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ సంగీత మాటాడుతూ ప్రజల సమస్యల పరిష్కారమే మా ప్రధాన లక్ష్యం. పింఛన్లు, ఇందిరమ్మ ఇండ్లు, తాగునీరు, డ్రైనేజీ, రోడ్లు వంటి మౌలిక సమస్యలను ప్రాధాన్యంగాతీసుకుని దశలవారీగా పరిష్కరిస్తాం. ప్రభుత్వం అందిసున్న సంక్షేమ పథకాలు ప్రతి అర్హుడికి చేరేలా కృషి చేస్తాం" అని తెలిపారు. సభలో మహిళలు సహా స్థానికులు పెద్దసంఖ్యలో పాల్గొని తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు.

## సిపిఆర్‌పై అవగాహన

**మహబూబ్‌నగర్, ఏప్రిల్2, ప్రభాతవార్త:** పాలమూరు బార్ అసోసియేషన్, సుశ్రుత ప్రజా వైద్యశాల ఆధ్వర్యంలో సిపిఆర్ పై ప్రజల్లో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి ప్రేమలత, మొదటి అదనపు జిల్లా న్యాయమూర్తి కళ్యాణ్ చక్రవర్తి, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఆనంద్ రావు హాజరై ప్రారంభించారు ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఆనంద్ రావు మాట్లాడుతూ పాలమూరు బార్‌లో గుండె చికిత్స అవగాహన కార్యక్రమం నిర్వహించడంచాలా సంతోషకరమన్నారు. డా. అయతుల్లా, డా. జగదీఫ్, డా.ఆదిత్య సిపిఆర్ పై న్యాయవాదులకు అవగాహన కల్పిస్తూ ప్రత్యేకంగా డెమో నిర్వహించి అత్యవసర పరిస్థితుల్లో ఏ విధంగా మనిషి యొక్క ప్రాణాలను కాపాడాలని వివరించారు. ఈ కార్యక్రమాన్ని సుశ్రుత ఆసుపత్రి మేనేజింగ్ డైరెక్టర్ డా. మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ సుశ్రుత ప్రజా వైద్యశాల స్థాపనకు 25 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, సిపిఆర్ పై ప్రజల్లోమరింతఅవగాహన పెంచాలన్నారు. కార్యక్రమంలో బారాసోసియేషన్ ప్రధాన కార్యదర్శి డబ్బుల నరసింహారెడ్డి, వైస్ ప్రెసిడెంట్ వెంకటయ్య, సీనియర్ న్యాయవాది బెక్కం జనార్ధన్ సుశ్రుత హాస్పిటల్ వైద్యబృందం, బార్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## నారాయణపేటలో 2026-27 బడ్జెట్‌కు ఆమోదం

**నారాయణపేట, ఏప్రిల్2 ప్రభాతవార్త:** నారాయణపేట పురపాలక సంఘంలో 2026,2027 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన బడ్జెట్ సమావేశం శుక్రవారం మున్సిపల్ చైర్‌పర్సన్ శ్వేత సత్తయ్య యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశంలో పట్టణ అభివృద్ధికి సంబంధించిన పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లాకు చెందిన చైర్మన్ రూ. 13,61,900 విలువైన అభివృద్ధి పనులకు ఆమోదం తెలిపారు. అలాగే మున్సిపల్ పరిధిలో చేపట్టబోయే ఇతర అభివృద్ధి కార్యక్రమాలకు రూ.10,60,000 ఖర్చు చేయడానికి అనుమతి ఇచ్చారు. పట్టణ ప్రజలకు మెరుగైన వసతులు కల్పించడం లక్ష్యంగా ఈనిర్ణయాలు తీసుకున్నట్లు అధికారులు తెలిపారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ నరసయ్య, అధికారులు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.